TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం మార్చి 15, 2026 | సంపుటి :01 | సంచిక :56 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
96428 44456 | 97050 43131

# యుద్ధం వేళ..

## ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు:

●యుద్ధం వేళ భయాందోళనలు: పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో భారతీయుల్లో కాంగ్రెస్ అనవసర భయాన్ని పుట్టిస్తోందని, జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మోదీ ధ్వజమెత్తారు.

●ప్రభుత్వ భరోసా: యుద్ధ ప్రభావం దేశ పౌరులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని, కానీ కాంగ్రెస్ మాత్రం ప్రజలను భయపెట్టి తనను వేధించాలని చూస్తోందని ఆయన విమర్శించారు.

●బయటి శక్తుల ప్రభావం: భారత అభివృద్ధిని ఓర్వలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ ఒక "కీలుబొమ్మ"గా మారిందని ప్రధాని ఆరోపించారు.

**ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు:**



2లో..

# ఆ రెండు 'ఎల్పీజీ' నౌకలు హర్మూజ్ దాటాయి - కేంద్రం



హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. పేజీ 2లో ▶

●సురక్షితంగా నౌకల ప్రయాణం: భారత జెండా ఉన్న రెండు ఎల్పీజీ నౌకలు, 'శివాలిక్', 'నందాదేవి' శనివారం ఉదయం హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి.

●గ్యాస్ నిల్వలు: ఈ రెండు నౌకల్లో కలిపి సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉంది. ఇవి మార్చి 16 లేదా 17వ తేదీ నాటికి గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేరుకోనున్నాయి.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

●కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
●మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ
●కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు
●సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి
●వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు
●ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం
●రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు
●బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
●వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
●రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్

2లో..



# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

**దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి రాక భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం**



ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో సీతక్క

బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాల ను వ్యక్తపరిచారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు.



# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

●గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్
●దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
●అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, పేజీ 2లో ▶

# ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయండి: మంత్రి తుమ్మల

●ధరల పెంపు: తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు టన్ను ఆయిల్‌పామ్ ధర రూ. 12,000 ఉండగా, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి దానిని రూ. 20,000 పైచిలుకు పెంచామని మంత్రి వెల్లడించారు.

●లాభసాటి పంట: ఆయిల్‌పామ్ సాగులో నీటి సమస్య గానీ, మార్కెటింగ్ ఇబ్బందులు గానీ ఉండవని, రైతులు ధైర్యంగా ఈ పంటను వేయాలని ఆయన సూచించారు.



2లో..

# విద్యుత్ వినియోగంలో తెలంగాణ ఆల్ టైమ్ రికార్డ్

హైదరాబాద్: విద్యుత్ వినియోగంలో తెలంగాణ ఆల్ టైమ్ రికార్డు నమోదు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13న (శుక్రవారం) 341 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగించారు. మరోవైపు భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసిన సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.



# డొమెస్టిక్ సిలిండర్ల

**కోసం ఆందోళన అవసరం లేదు: మంత్రి ఉత్తమ్**



2లో..

●హైదరాబాద్: ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

●డొమెస్టిక్ సిలిండర్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు.

# సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత :

## హోంమంత్రి అనిత

●సామాన్య భక్తులకు ప్రాధాన్యత: ఆలయ దర్శనాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

●చందనోత్సవ ఏర్పాట్లు: త్వరలో జరగనున్న చందనోత్సవం, స్వామివారి కల్యాణోత్సవం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

●గత ఏడాది 1.20 లక్షల మంది భక్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, అందుకు తగ్గట్లుగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సింహాచలం: సింహాద్రి అప్పన్నను హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హోంమంత్రికి దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేద పండితులు అనితకు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం, పేజీ 2లో ▶

# సంపాదకీయం

## కత్తిదించు ట్రంప్.. ఎత్తు శాంతి పతాక!

ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్‌లు నిర్హేతుకంగా ప్రారంభించిన యుద్ధం బాధిత దేశాన్ని ధ్వంసం చేస్తోంది. పశ్చిమాసియా అంతటా అల్ల కల్లోలం సృష్టిస్తోంది. ఆ యుద్ధ ప్రభావాలు ఇరాన్‌కు, పశ్చిమాసియాకు మాత్రమే పరిమితం కావడం లేదు. దాని పర్యవసానాలు సమస్త దేశాలనూ సమస్యల సుడిలోకి నెట్టివేస్తున్నాయి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికా-- ఇజ్రాయెల్ 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్‌లో అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించింది. అయితే ఆ దేశం ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు, శత్రువుకు లొంగలేదు. యుద్ధ విషమ పరీక్షలో ఇరాన్ ఓడిపోలేదు. అయతొల్లా ఖమేనీతో సహా దేశ అగ్ర నాయకులు అందరూ యుద్ధం మొదటి రోజునే హతమయ్యారు. కొంత పెనుగులాటతోనే ఇరాన్ కొత్త అధినేతను ఎన్నుకున్నది.. సైనిక శ్రేణులకు కొత్త నాయకులను నియమించింది. కొత్త అధినేతను, సైనికాధికారులనూ తుదముట్టిస్తామని అమెరికా-- ఇజ్రాయెల్ ప్రకటించాయి. టెహ్రాన్, సనాందాజ్, ఇస్ఫహాన్ తదితర ప్రధాన నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇంతవరకు దాదాపు 1300మంది ఇరానియన్లు హతమయ్యారు, పదివేల మంది గాయపడ్డారు. అమెరికన్ క్షిపణి ఒకటి ఒక పాఠశాలను భస్మీపటలం చేసింది. ఈ భయానక ఘటనలో 168 మంది బాలలు, 14 మంది ఉపాధ్యాయులు మాడి మసైపోయారు. ఆ చిన్నారులు చేసిన నేరమేమిటి? వారి గురువులు పాల్పడిన పాపమేమిటి?

ఇరాన్‌లో సంభవించిన విధ్వంసాన్ని రేఖామాత్రంగా పేర్కొంటాను: క్షిపణి ప్రయోగ వేదికలు, సైనిక దళాల స్థావరాలు, నౌకాదళ ఆస్తులు, వాయుతల రక్షణ కేంద్రాలు, ఉత్పత్తి సదుపాయాలు; గృహాలు, పాఠశాలలు, ఆస్పత్రులు; చమురు నిల్వ కేంద్రాలు (ఇవి ఇంకా భగభగ మండుతూనే ఉన్నాయి); నీటి సరఫరా కేంద్రాలు మొదలైన ప్రాథమిక పౌర సదుపాయాలు; ముప్పులో పడిన ప్రజారోగ్యం; కనీవినీ ఎరుగనిరీతిలో పర్యావరణ విధ్వంసం.

ఇరాన్‌లో పాలనా వ్యవస్థ స్వభావాన్ని పక్కన పెట్టి ఇరానియన్ల యోగక్షేమాలపై మన దృష్టిని కేంద్రీకరిద్దాం. ఇంత భయంకర విధ్వంసానికి లోను చేసేందుకు వారు చేసిందేమిటి? ఇజ్రాయెల్ ప్రోత్సాహంతో యుద్ధానికి దిగిన అమెరికా.. ఇరాన్‌పై చేసిన ఆరోపణల్లో నిజమెంత? ఇరాన్ పెద్ద ఎత్తున శుద్ధిచేసిన యురేనియంను నిల్వచేసుకుందని, అణ్వస్త్రాల అభివృద్ధిని దాదాపుగా పూర్తి చేసిందని అమెరికా ఆక్రోశించింది. ఖతార్ మధ్యవర్తిత్వంలో ఇరాన్‌తో చర్చలకు అమెరికా పూనుకున్నది. అయినా యుద్ధం ప్రారంభమయ్యే సూచనలను పసిగట్టిన ఒమన్ విదేశాంగమంత్రి వాషింగ్టన్‌కు వాయువేగాన వెళ్లి 'శుద్ధి చేసిన యురేనియంను నిల్వ చేసుకోకుండా ఉండేందుకు' ఇరాన్ అంగీకరించిందని, అలాగే ఎట్టి పరిస్థితులలోనూ 'అణ్వస్త్రాల తయారీకి పూనుకోబోమని' కూడా ఇరాన్ హామీ ఇచ్చిందని సవివరంగా నివేదించారు. అయినా ఒమన్ మాటను ట్రంప్ ఖాతరు చేయలేదు. ఇరాన్ హామీలను తోసిపుచ్చారు.. ఖతార్ మధ్యవర్తిత్వంలో జరుగుతున్న చర్చలను నిలిపివేసి, ఇరాన్‌పై యుద్ధదాడులకు ఆదేశించారు. ఇజ్రాయెల్ విస్తరణవాదానికి ఇరాన్ ఒక పెద్ద అవరోధం కావచ్చు కానీ, అమెరికాకు ఇరాన్ ఏ విధంగానూ ముప్పు కాదు. 2025 జూన్‌లో ఇరాన్‌కు వ్యతిరేకంగా 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరిట అమెరికా న్యాయ విరుద్ధమైన దాడులు నిర్వహించింది. ఆ దాడుల అనంతరం 'ఇరాన్‌లో యురేనియం శుద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూలించినట్టు' అమెరికా ప్రకటించింది. మరి మిడ్‌నైట్ హ్యామర్‌లో ఆ విధంగా నష్టపోయిన తరువాత కూడా ఇరాన్ ఎలా అణ్వస్త్రాలను అభివృద్ధి చేసుకున్నది? అవి ఎక్కడ ఉన్నాయి? వాటి విషయమై ఐక్యరాజ్యసమితికి ఒక నివేదిక సమర్పించాలని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అమెరికా విజ్ఞప్తి చేసిందా? అలా విజ్ఞప్తి చేయడం అమెరికా నైతిక బాధ్యత కాదా? అయినా.. ఏ దేశం అణ్వస్త్రాలను కలిగి ఉండాలి, ఏ దేశం ఆ మారణాయుధాలను కలిగి ఉండకూడదని నిర్ణయించే, నిర్దేశించే అధికారం అమెరికాకు ఎక్కడుంది? భారత్, పాకిస్థాన్, ఉత్తర కొరియాలలో కూడా జోక్యం చేసుకుని ఆయా దేశాల అణ్వస్త్రాల తయారీ సామర్థ్యాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు కూడా అమెరికా నిర్ణయం తీసుకుంటుందా?

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు శత్రువులు ఉన్నారు. పాలస్తీనియన్ల భూ భాగాలలో 1948లో ఇజ్రాయెల్‌ను ఏర్పాటు చేసినప్పుడే ఆ శత్రుత్వం ప్రజ్వరిల్లింది. అయినప్పటికీ కాలక్రమంలో ఇస్లామిక్ దేశాలతో సహా సమస్త ప్రపంచమూ ఇజ్రాయెల్ ఉనికిని గుర్తించింది. పాలస్తీనా విభజన ప్రణాళిక (1947)కు వ్యతిరేకంగా భారత్ ఓటు వేసినప్పటికీ 1950 సెప్టెంబర్‌లో ఇజ్రాయెల్‌ను అధికారికంగా గుర్తించింది. 1992లో ఆ దేశంతో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను నెలకొల్పుకున్నది. వాణిజ్యం, సైనిక సహకారం, గూఢచర్య సమాచారం పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడం తదితర విషయాలలో ఉభయ దేశాల మధ్య సంబంధాలు సుస్థిరంగా వర్ధిల్లుతున్నాయి. పశ్చిమాసియా వివాదాలు, సంఘర్షణల్లో భారత్ ఇప్పటివరకు సంయమన వైఖరితో వ్యవహరిస్తూ వస్తోంది. అయితే ఇటీవల భారత్ ఇజ్రాయెల్ పక్షపాతిగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది మార్చి 12న ఇరాన్‌ను మాత్రమే ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రతిపాదించిన తీర్మానానికి భారత్ మద్దతునిచ్చింది. షియా దేశాల కూటమికి, ప్రభవిస్తోన్న సున్నీ దేశాల కూటమికి వ్యతిరేకంగా భారత్, గ్రీస్, సైప్రస్, అరబ్, ఆఫ్రికన్, మధ్యధర సముద్ర తీరస్థ దేశాలు ఒక కూటమిగా ఏర్పడాలని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి ప్రతిపాదించినప్పుడు దానిపై భారత్ మాటమాత్రంగానైనా నిరసన తెలుపలేదు! ఇరాన్‌పై యుద్ధానికి పోవడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు ఏమిటి? తొలుత 'ఇరాన్‌ను అణ్వస్త్ర రహితం చేయడం' అని ప్రకటించారు. ఆ తరువాత 'ఇరాన్ సైనిక సామర్థ్యాల సంపూర్ణ నిర్మూలన' అని నిర్దేశించుకున్నారు. పిదప, పాలనా వ్యవస్థ మార్పుగా ప్రకటించారు. ఇప్పుడు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని ట్రంప్ గర్జిస్తున్నారు. 'మీ ప్రభుత్వాన్ని కూలదోయండి, దేశ పాలనను మీ చేతుల్లోకి తీసుకోండి, మీకు ఇదొక అవకాశం' అని ట్రంప్ చేసిన విజ్ఞప్తిని ఇరానియన్లు ఏ మాత్రం పట్టించుకోనేలేదు. ట్రంప్ దుస్సాహసం ఫలితంగా చమురు ధరలు మిన్నంటాయి. బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు పైగా పెరిగింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతోంది. అంతేనా? ట్రంప్ పాలన పట్ల అసంతృప్తి తీవ్రమవుతోంది. ఇరాన్ నియంత్రణలో ఉన్న హోర్ముజ్ జలసంధి ద్వారా ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు నిలిచిపోయాయి. మన దేశంలో ఎల్‌పీజీ సిలిండర్ల కొరత ఏర్పడింది. ధరలు పెరిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. యుద్ధ వ్యయాలు రోజుకు 200 కోట్ల డాలర్లు అని నిపుణులు అంచనా వేశారు. ఇరానియన్లు, ప్రపంచ ప్రజలు చెల్లిస్తున్న మూల్యం అగణితమైనది కాదూ?'యుద్ధం క్రూరమైనది, నిరర్థకమైనది, మూర్ఖమైనది' అని జనరల్ ఐసెన్ హోవర్ (రెండో ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాల సేనలకు నేతృత్వం వహించిన సైనికాధికారి, 1950వ దశకంలో అమెరికా అధ్యక్షుడు) అన్నారు. ఆయన అనుభవపూర్వకంగా చెప్పిన సత్యమది. నాలుగు సంవత్సరాల క్రితం పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించింది. అంతిమ విజయం రష్యాకు ఇంకా యోజనాల దూరంలో ఉన్నది. ఒక పక్క గెలుపు అసాధ్యంగా ఉండగా మరో పక్క రష్యా రుణ భారం పెరిగిపోయింది. చమురు ఎగుమతుల ఆదాయం తగ్గిపోతోంది. ఒకనాడు హిట్లర్ సేనను మట్టి కరిపించిన రష్యా సైన్యం ఇప్పుడు కిరాయి సైనికులను ఉపయోగించుకుంటోంది! ఇరాన్‌పై నిష్కారణంగా ఎత్తిన కత్తిని దించివేసే యోచన అమెరికాకు ఉన్నట్టు కనిపించడం లేదు. పశ్చిమాసియాలో యుద్ధం పిచ్చికుక్కలా పరుగెడుతూనే ఉంటుంది, సందేహం లేదు. ఇరాన్‌కు వ్యతిరేకంగా చేస్తోన్న ఈ యుద్ధాన్ని నవ నవీన యంత్రాలతో పోరాడుతున్నందున అవి నిరాటంకంగా సరఫరా అవుతున్నంత వరకు అమెరికా ఈ యుద్ధాన్ని విరమించదు. విజయం అనే మృగతృష్ణకు చేరేదాకా కొనసాగిస్తుంది!

## డొమెస్టిక్ సిలిండర్ల
### కోసం ఆందోళన అవసరం లేదు: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. డొమెస్టిక్ సిలిండర్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ, జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో శనివారం మంత్రి ఉత్తమ్ సమావేశమయ్యారు. తాజా పరిస్థితులపై అసోసియేషన్ ప్రతినిధులు మంత్రితో చర్చించారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 810 మంది ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, 1.3 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారని చెప్పారు.

" 28 లక్షల మంది దీపం పథకం కింద ఎల్‌పీజీ వినియోగిస్తున్నారు. 7.5 లక్షల మంది కమర్షియల్ సిలిండర్లు వాడుతున్నారు. ప్రతినెలా డొమెస్టిక్ సిలిండర్లు 58 నుంచి 60 లక్షల సిలిండర్లు వాడుతున్నాం. కమర్షియల్ సిలిండర్ల పంపిణీ కొరత ఉంది. ఎల్‌పీజీ సిలిండర్లు గత కొద్ది రోజులుగా సాధారణం కంటే రెట్టింపు బుక్ అవుతున్నాయి. కమర్షియల్ సిలిండర్లు అవసరమైన సంఖ్యలో రోజుకు కేవలం 20శాతం మాత్రమే పంపిణీ చేయగలుగుతున్నాం. గృహ అవసరాలకు ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. గతంలో రోజుకు 2.15 లక్షల డొమెస్టిక్ సిలిండర్లు పంపిణీ చేసేవాళ్లం. గత రెండు రోజులుగా 2.3 లక్షలు సప్లై చేస్తున్నాం. గతంలో కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23వేలు డిస్ట్రిబ్యూట్ చేసేవాళ్లం, కానీ, ప్రస్తుతం రోజుకు 6 వేలు మాత్రమే సప్లై చేయగలుగుతున్నాం" అని ఉత్తమ్ వివరించారు.

## ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయండి: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు.

## గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత :

మొదటిపేజీ తరువాయి

తీర్థ ప్రసాదాలను హోంమంత్రికి అందజేశారు. త్వరలో జరగనున్న సింహాచలం చందనోత్సవం, వరాహ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం ఏర్పాట్లపై ఆలయ అధికారులు, అర్చకులతో హోంమంత్రి అనిత సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత విలేకరులతో మాట్లాడుతూ, గతేడాది చందనోత్సవంలో సుమారు 1,20,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. చందనోత్సవం ఏర్పాట్లపై ఈ నెల చివర్లో మంత్రుల బృందం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## యుద్ధం వేళ.. ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు: కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో భయాందోళనలు సృష్టించేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం మోదీ అస్సాంలోని సిల్చార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన విపక్షాలపై మండిపడ్డారు. 'యుద్ధం నేపథ్యంలో దేశ పౌరులపై ప్రభావం పడకుండా ఉండేందుకు మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇలాంటి కీలక సమయంలో కాంగ్రెస్ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తుందని భావించాం. కానీ, జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయంలో అది మరోసారి విఫలమైంది. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇలా భయాలు సృష్టించి.. నన్ను వేధించాలని చూస్తున్నారు' అని మోదీ విమర్శలు చేశారు. భారతదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. ఈ సందర్భంగా అస్సాం ప్రజలను ఉద్దేశిస్తూ.. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుందన్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ (ఇా× ాబఎఎ౯)లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

## ఆ రెండు 'ఎల్పీజీ' నౌకలు హార్మూజ్ దాటాయి - కేంద్రం

మొదటిపేజీ తరువాయి

దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం.

**ఇబ్బందులు లేవు - కేంద్రం**

గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు.

**రాష్ట్రాలతో మాట్లాడుతున్నాం**

"వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉంది" అని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

**నౌకా సిబ్బంది సురక్షితమే..**

గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హార్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది.

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

## బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

మొదటిపేజీ తరువాయి

విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడం లో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపార వేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# గాడిలో పెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: మర్రెడ్డి శ్రీనివాస్

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి అనపర్తి/గొల్లల మామిడాడ):**



ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేయడం జరిగిందని జనసేన అనపర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ విమర్శించారు.శనివారం జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ సమన్వయకర్త రావాడ నాగు ఆధ్వర్యంలో పెదపూడి మండలం గొల్లల మామిడాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కేక్ కట్ చేసి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం వృద్ధులకు చీరలు, దుప్పట్లు, నిత్యవసర సరుకులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిర్వీర్యమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో యానాల కొండయ్య,ఎన్ ఆర్ కే ప్రసాద్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జుత్తుక సూర్య కుమారి,పాఠంశెట్టి కాశీరాణి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా.. మహిళలకు నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 14:**
రంజాన్ పండుగ సందర్భంగా.. అన్వర్ ఉల్ ఉలూశీ ఇన్ స్టిట్యూషన్స్ సెక్రటరీ నవాబ్ మహబూబ్ అలంఖాన్ ఆధ్వర్యంలో అంబర్ పేట ఏకే ప్లాజా ఫంక్షన్ హాల్ లో శనివారం మహిళలకు నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మైనారిటీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ సోదరీమణులకు ఈ రంజాన్ కిట్లు అందించడం మాకు గొప్ప సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. రంజాన్ మాసం శాంతి సహనం సేవ భావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సామరస్యం పెంపొందించడంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తున్నాడని అన్నారు.

# మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలి

» బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 14:**
మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధనకు ఈ నెల 30,31 తేదీల్లో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడ లో ఆయన మాట్లాడుతూ... చట్ట సభలలో అన్ని వర్గాల మహిళలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పించే వరకు మహిళలు సంఘటితంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు చేసే పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లును ఆమోదించిన ప్రభుత్వం అన్ని వర్గాల మహిళలకు అందులో వాటా కల్పించకపోవడం చాలా అన్యాయమని అన్నారు. మహిళా బిల్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం సబ్ కోట కల్పించినప్పుడే మహిళా బిల్లుకు సంపూర్ణ సాధికారత లభిస్తుందని గుజ్జ సత్యం అన్నారు.

# కెపిహెచ్బి కాలనీలో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కెపిహెచ్‌బి కాలనీ 5 వ ఫేస్ లోని రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలో 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ తాళ్లూరి రాము, ప్రచార కమిటీ కార్యదర్శి ఆర్కే సాగర్,రాష్ట్ర నేతలు రాధారం రాజలింగం, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తదితరులు పాల్గొని జనసేన నాయకులు, వీర మహిళల సమక్షం లో పార్టీ జండా ఆవిష్కరించి స్వీట్స్ పంచారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో 2014లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీని ప్రారంభించామని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ జనసేన పార్టీ వైపు చూసే విధంగా పవన్ కళ్యాణ్ విధానాలు ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో వివిధ జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మరియు సైబరాబాద్ కార్పొరేషన్ డివిజన్ జనసేన నాయకులు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు సగటున 22,500 బుకింగ్ నమోదు:కలెక్టర్ కీర్తి చేకూరి

» అవసరం మేరకే గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ కు కలెక్టర్ సూచన



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, రాజమహేంద్రవరం/అనపర్తి):**
తూర్పుగోదావరి జిల్లాలో గృహ అవసరాల వినియోగం, అత్యవసర సేవల కోసం ఎల్పీజీ గ్యాస్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని శనివారం కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ పంపిణీదారులతో జిల్లా యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ జరుపుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు సుమారు 12 వేల నుండి12,500 వరకు ఎల్పిజి సిలిండర్లు 52 గ్యాస్ పంపిణీదారుల ద్వారా వినియోగదారులకు సరఫరా అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సాధారణంగా రోజుకు 11 వేలు నుంచి 11 వేల 500 వరకు గ్యాస్ రీఫిల్ బుకింగ్ ఉండేదని అయితే ఇటీవల రోజుకు సగటున 22 వేల నుండి 22 వేల 500 వరకు బుకింగ్ నమోదవుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. సాధారణ బుకింగ్ తో పోలిస్తే 90 శాతం పెరుగుదల కనిపిస్తుందని పేర్కొన్నారు. సీరియల్ పద్ధతిలో సిలిండర్ల డెలివరీ కొనసాగుతుండటంతో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు వినియోగదారులకు కనిపించే అవకాశం ఉందని అన్నారు. జిల్లాకు ఎల్పిజి సిలిండర్లు సరఫరా చేసే గోకవరం, విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాల్లోని బాటిలింగ్ ప్లాంట్లు సజావుగా పనిచేస్తున్నాయని, సరిపడా నిలవ కూడా ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి వివరించారు. ప్రతిరోజు జిల్లాలోని గ్యాస్ పంపిదారులకు సిలిండర్ల సరఫరా కొనసాగితుందని కలెక్టర్ తెలిపారు. వినియోగదా ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, తప్పుడు సమాచారంతో అధికంగా బుకింగ్లు చేయడం లేదా సిలిండర్లను నిలవ ఉంచుకోవడం చేయకుండా అవసరం మేరకే గ్యాస్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. గ్యాస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైతే హెల్ప్ లైన్ నెంబర్ 8074661259 కు సంప్రదించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు. ఒకేసారి అధిక సంఖ్యలో రీఫిల్ బుకింగ్ చేయడంతో కొంతమంది వినియోగదారులకు కాల్స్ కనెక్ట్ కాకపోవచ్చు అని అటువంటి సమయంలో ఆయన కమిటీలు అందించిన నంబర్లకు వాట్సాప్ లేదా మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా కూడా గ్యాస్ బుకింగ్ చేసుకునే సౌకర్యం ఉందని చెప్పారు.

# ఐవాస్ “స్కిల్ షేర్ -- డిస్కవర్, డెవలప్, మాస్టర్” ప్రారంభం

**భారతీయ వెలుగు,హనుమకొండ, మార్చి 14:**
హనుమకొండ శ్రీనగర్ కాలనీ ప్రధాన రోడ్ లోని బ్లూ డార్ట్ పైన డైరెక్టర్ అఖిలేష్ యశ్వంత్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం ఐవాస్ స్కిల్ షేర్ -- డిస్కవర్, డెవలప్, మాస్టర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, విద్యార్థులు, యువత, చిన్నారుల తల్లిదండ్రులు, టెక్నాలజీ అభిమానం కలిగిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అఖిలేష్ యశ్వంత్ దంపతులు మాట్లాడుతూ..ప్రపంచవ్యాప్తంగా ఏ | టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో



చిన్నారులు, విద్యార్థులు కూడా ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఐవాస్ స్కిల్ షేర్
వంటి సంస్థలు చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసి, వారిని గ్లోబల్ స్థాయిలో పోటీ పడేలా తయారుచేయడంలో కీలక



పాత్ర పోషిస్తాయని అన్నారు. ట్రైసిటీ ప్రజలు ఇవాస్ స్కిల్స్ షేర్ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకినపల్లి వీరభద్రయ్య, శ్రీనగర్ కాలనీ అపార్ట్మెంట్ అధ్యక్ష, కార్యదర్శులు, చిన్నారుల తల్లిదండ్రులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# షంషీగూడలో ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభ, శిఖర, రాజగోపుర, నరసింహస్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ లో సీనియర్ నాయకులు జోగిపేట్ భాస్కర్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వేదమూర్తులైన అరుణ్ గురుస్వామి వారి చేతుల మీదుగా శ్రీ పద్మావతీ అలివేలుమంగా సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ద్వజస్తంభ, శిఖర, రాజగోపుర, నరసింహస్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఆయన సతీమణి శ్యామల దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృప ప్రజలందరి పై ఉంటుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దూనేపూడి సత్య ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు...

» శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం కె పి హెచ్ బి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోనెపూడి సత్య ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సత్య ప్రకాష్ జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పవన్ కుమార్. పులి మురళి. రాజశేఖర్ రెడ్డి. శరత్. రాధే శ్యామ్. లక్ష్మణ్. చిక్కం వంశీ. శ్రీనివాస్ రాజు. అనిల్ నిమ్మార్. పాలడుగు నాగేశ్వరావు. బొట్టు విష్ణు, పాతూరు గోపి. సాయి శ్రీనివాస్.రాజేష్ రాయ్.దినేష్ నాయుడు, యలవర్తి. ప్రకాష్, దొరబాబు, సురేష్ వర్మ, ప్రభాకర్.వెంకట్ రెడ్డి.సురేష్ వర్మ.సాయి.దేవరాజ్. తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన బాధ్యత టీచర్లదే: లోకేశ్

మధ్యాహ్న భోజనం అమలు బాగోలేకపోతే కఠిన చర్యలు తప్పవని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. టీచర్లు రోజూ భోజన నాణ్యతను పరీక్షించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంపై ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థ తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యేలు వారానికో పాఠశాలను సందర్శించాలని సూచించారు. లీప్ యాప్ ద్వారా అభిప్రాయాలు తెలియజేయవచ్చన్నారు.

# ఘనంగా శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ విగ్రహ యంత్ర ప్రతిష్ఠా మహోత్సవం...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి శంషిగూడలోని శ్రీ నక్షత్ర రూప అయ్యప్ప స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ విగ్రహ యంత్ర ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఆల్ ఇండియా అయ్యప్ప భక్తుల సంఘం అధ్యక్షుడు అరుణ్ గురు స్వామిని వడ్డేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎంబి విజయ్ కుమార్ యాదవ్



**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 14:**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎంబి విజయ్ కుమార్ యాదవ్ నియమితులయ్యారు. విజయ్ కుమార్ యాదవ్ నియామకాన్ని ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు ఎం. రాఘవయ్య, ప్రధానకార్యదర్శి ఎన్ఎస్ పిల్లై నిర్ధారించారు. ఐఎన్ టియుసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా విజయ్ కుమార్ యాదవ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందిస్తూ కార్మికుల సంక్షేమం, భద్రత కోసం ఆయన కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం నారాయణగూడ లోని ఐఎన్ టియుసి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్యలో అనుభవజ్ఞులైన నాయకులను నాయకత్వంలో చేర్చడం ద్వారా సంస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇది దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.రాఘవయ్యకు, ఎన్ఎస్ పిల్లైకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# చందానగర్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

– కాలి బూడిదైన ఫర్నీచర్ సామాన్లు

నగరంలోని చందానగర్ ప్రాంతంలో ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని ఐదు అంతస్తుల్లో నిల్వ చేసిన ఫర్నిచర్ మొత్తం తగలబడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. 7 ఫైర్ ఇంజన్లు, 11 వాటర్ ట్యాంకర్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండటం, లోపల సోఫాలు, బెడ్‌లు, టేబుల్స్ తదితరాలు ఉండడం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ లేదా ఇతర కారణాలు ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక అధికారులు సంయుక్తంగా ఘటన స్థలంలో దర్యాప్తు చేస్తున్నారు.ఈ ప్రమాదం కారణంగా చందానగర్ ప్రాంతంలో కొంత వరకూ సేవలకు అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 15, 2026

# న్యాయం కోసం ప్రాణ త్యాగానికి సిద్దపడ్డ బాధిత కుటుంభ సభ్యులు

- సెల్ టవర్‌పైకి ఎక్కి న్యాయం కోరిన మైనర్ బాలిక మేనమామ..!పోక్సో కేసు నమోదు చేయలేదని కుటుంబ సభ్యుల ఆరోపణలు.!!
- పోలీసుల వివరణపై అనుమానాలు...
- పోక్సో కేసు ఎందుకు నమోదు కాలేదు అన్నదే ప్రశ్న.?





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:14,**
వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల కేంద్రంలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మైనర్ బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆమె మేనమామ సెల్ టవర్‌పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేయడంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు, స్థానిక అధికారులు రంగంలోకి దిగి చర్చలు జరిపి ఆయనను సురక్షితంగా టవర్‌పై నుంచి కిందికి దింపారు. వివరాల్లోకి వెళితే... వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికకు సంబంధించిన ప్రేమ వ్యవహారం నెల రోజుల తర్వాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి బాలికను తీసుకెళ్లి వివాహం చేసుకునేందుకు ప్రయత్నించాడని బాలిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాలిక మేనమామ నెల రోజుల క్రితం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో చట్టపరంగా నమోదు చేయాల్సిన పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయకుండా సాధారణ కేసుగా మాత్రమే నమోదు చేశారని,బాలిక బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేసును పూర్తిస్థాయిలో విచారణ చేసి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాలిక మేనమామ శనివారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని సెల్ టవర్‌పైకి ఎక్కి నిరసనకు దిగాడు. టవర్‌పైకి ఎక్కిన మేనమామ మీడియాతో మాట్లాడుతూ, మైనర్ బాలిక విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. రాజకీయ నాయకుల ఒత్తిడితో నిందితుడిపై చర్యలు తీసుకోవడం లేదని, బాలిక మేజర్ అయ్యే వరకు కేసును ఆలస్యం చేసే ప్రయత్నం జరుగుతోందని వాపోయారు. బాలికకు న్యాయం జరిగే వరకు తాను ఎంతవరకైనా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.
సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. వికారాబాద్ డీఎస్పీ అక్కడికి చేరుకుని మేనమామతో చర్చలు జరిపి, ఆయనను నచ్చజెప్పి టవర్‌పై నుంచి సురక్షితంగా కిందికి దింపారు. దీంతో అక్కడ నెలకొన్న ఉద్రిక్తత కొంతసేపటికి సద్దుమణిగింది.
వైద్య పరీక్షలునిర్వహించారా?
అమ్మాయిని పోలీస్ స్టేషన్ పిలిపించి స్టేట్మెంట్ రికార్డు చేసినప్పుడు వైద్య పరీక్షలు ఎందుకు చేయలేదు అనే పలు అనుమానాలకు తవిస్తోంది. పోలీస్ స్టేషన్ నుండి సఖి సెంటర్ కి పోలీసుల ఆధీనంలో వెళ్లిన మైనార్ బాలిక మళ్ళీ పోలీసులకు తెలియకుండానే అమ్మాయి కుటుంబ సభ్యుల దగ్గరికి ఎలా వెళ్ళింది, అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.
మోమిన్‌పేట్ సీఐ వెంకట్ వివరణ
నెల రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసిన విషయం నిజమేనని తెలిపారు. అయితే బాలికను ఎవరూ కిడ్నాప్ చేయలేదని, ఇంట్లో వేరే సంబంధం చూసి ఇష్టం లేని పెళ్లి చేయాలని ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు చెప్పారు. అదే గ్రామానికి చెందిన యువకుడికి ఫోన్ చేయడం ద్వారా ఈ ఘటన జరిగిందని బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు. అనంతరం బాలికను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి స్టేట్‌మెంట్ నమోదు చేశామని వెల్లడించారు. తరువాత బాలికను సఖి సెంటర్ కు తరలించగా, అక్కడి నుంచి కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఇప్పుడు బాలికను కోర్టుకు హాజరు పరచకుండా మేనమామ ఈ విధంగా నిరసన చేపట్టారని సీఐ వెంకట్ తెలిపారు. కోర్టులో బాలిక ఇచ్చే వాంగ్మూలం ఆధారంగా చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం లేదని మోమిన్ పెట్ సీఐ వెంకట్ స్పష్టం చేశారు.

# పదో తరగతి పరీక్షల నిర్వహణలో బోర్డు వైఫల్యం...

- చదువుకుంటున్న పాఠశాలలోనే వారి పరీక్ష కేంద్రం ఏర్పాటుతో పలువురు ఆందోళన...




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి మండల పరిధిలో పదో తరగతి పరీక్ష నిర్వహణలో ఎస్ఎస్సి బోర్డు వైఫల్యం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలల్లోనే వారి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడంతో పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు టిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మండల పరిధిలోని వివేకానంద నగర్ లో గల న్యూ ఎరా పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ విషయం బయటికి పోకుండా పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యాశాఖ అధికారుల సైతం జాగ్రత్తగా వ్యవహరించారు. ఇతరుల ద్వారా విషయం బయటపడడంతో విద్యాశాఖ అధికారులు చేసిన తప్పును తప్పుదిద్దే చర్యలను చేపట్టడం విస్మయాన్ని కలిగిస్తుంది. పాఠశాల యాజమాన్యంతో విద్య శాఖ అధికారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున డీల్ కుదుర్చుకొని పరీక్ష కేంద్రాన్ని స్థానికంగా వచ్చేటట్లు చేసుకున్నారని స్థానికులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.

**పరీక్ష కేంద్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని పరీక్ష నిర్వహిస్తాము...**

- **మండల విద్యాశాఖ అధికారి రవీందర్ రాజు వెల్లడి...**

ఎస్ఎస్సి బోర్డులో జరిగిన సాంకేతిక లోపం కారణంగానే వివేకానంద నగర్ లోని న్యూ ఎరా పాఠశాల లో పరీక్షా కేంద్రం ఏర్పాటు అయిందని ఇదే పాఠశాలలో చదివే 81 మందికి ఇక్కడి పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని అయితే పూర్తిస్థాయిలో పరీక్షలు తమ ఆధీనంలోనే జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి రవీందర్ రాజు స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలో ఫ్లైయింగ్ స్క్వేర్ తో పాటు ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని, పాఠశాలకు చెందిన 15 మంది ఉపాధ్యాయులు రెవెన్యూ శాఖకు చెందిన నలుగురు అధికారులు వైద్య శాఖ నుంచి ఒకరు మొత్తం 20 మంది నీ పరీక్షల్లో విధులు నిర్వహించేందుకు నియమించడం జరిగిందని తెలియ చేశారు.

# కళ్లలో కారం కొట్టి బంగారం దోపిడీ.

**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.**



సూళ్లూరుపేట కచేరి వీధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర గోల్డ్ షాపులో శనివారం మధ్యాహ్నం దోపిడీ జరిగినట్లు స్థానికులు తెలిపారు.కొనుగోలు చేస్తున్నట్లు నటించిన ఓ దుండగుడు షాపు యజమాని కళ్లలో కారం పొడి చల్లి సుమారు రూ.30 లక్షల విలువైన బంగారు నగలను అపహరించుకొని పరారయ్యాడు. ఘటనతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రముఖులకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే దంపతులు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, విజయవాడ/రాజమహేంద్రవరం):**



అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి వెంకటరెడ్డి కుమారుడు జనార్ధన రెడ్డి వివాహ వేడుకకు ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు పలువురు ప్రముఖులకు శనివారం వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఏప్రియల్ 2 న హైదరాబాద్ జూబ్లీహిల్స్ జే ఆర్ సి కన్వెన్షన్ లో జరిగే వివాహ వేడుకకు ఆహ్వానిస్తూ విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాజమహేంద్రవరం లో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఈస్ట్ జోన్ డిఎస్పి బి విద్య, టిడిపి నేతలు రాంబాబు, కిషోర్, ప్రసాద్ కి వివాహ ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు అందజేశారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం







- వికారాబాద్ కు చెందిన వ్యక్తి కావడం మాకు గర్వకారణం



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:14,**
తెలంగాణ హైకోర్టు పరిధిలో నిర్వహించిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అడ్వకేట్ ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం సాధించారు. మొత్తం 203 మంది అభ్యర్థులు పోటీ చేసిన, ఈ ఎన్నికల్లో ఆయన మూడో స్థానంలో నిలిచి గెలుపొందడం విశేషం. న్యాయవాదుల మధ్య మంచి పేరు సంపాదించిన మహేష్ కుమార్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి అభిమానాన్ని పొందారు. కోర్టు పరిసరాల్లో అవసరమైన సౌకర్యాల కోసం ముందుకు రావడం, అవసరమైన వారికి సహాయం చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. సీరియల్ నెంబర్ 77తో పోటీ చేసిన మహేష్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న న్యాయవాదులకు ఉచితంగా లా- సెట్ పుస్తకాలు అందించడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఆసుపత్రుల్లో సహాయం చేయడం వంటి సేవల ద్వారా ఆయన మంచి గుర్తింపు పొందారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన న్యాయవాదులు మంచి మెజార్టీతో ఆయనను గెలిపించారు. ఈ పదవీ కాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది. ఈ సందర్భంగా తనను విశ్వసించి గెలిపించిన న్యాయవాదులందరికీ ఆకుల మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# విజయ కుమారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
అనపర్తి పట్టణ వైయస్సార్ సిపి మహిళా అధ్యక్షురాలు ఇమ్మంది విజయ కుమారి తల్లి పోలినాటి వరలక్ష్మి ఇటువల మృతి చెందారు.శనివారం విజయ కుమారిని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం ఎంపీపీ మరియమ్మ, నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్), అనపర్తి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి (మురళి), యండమూరి రాజశేఖర్, ఎంపిటిసి బండారి శ్రీను తదితరులు ఉన్నారు.

# ప్రజా ఆవాసాల వద్దకే న్యాయ సేవలు విస్తరిస్తాం

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్






**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:14,**
మారుమూల ప్రాంతాలకు గ్రామ గ్రామానికి న్యాయసేవ విస్తరించాలనే ఉదేశ్యంతో తెలంగాణ న్యాయసేవ అధికార సంస్థ రెండు మొబైల్ వ్యాన్ లను ప్రారంభించినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు.
తెలంగాణ రాష్ట్ర జస్టిస్ శ్యామ్ కోసితో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వికారాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చేర్మెన్ జిల్లా న్యాయమూర్తి చంద్రకిశోర్. జిల్లా న్యాయసేవ సెక్రటరీ వెంకటేశ్వర్లు తెలిపారు.
ఈ మొబైల్ వ్యాన్లు ఇక నుండి లోకదాలత్ పైన గ్రామ-గ్రామానికి వెళ్లి ప్రజలకు చట్టాలపైన అవగాహన న్యాయసేవా అధికారాసంస్థ ఎలాపనిచేస్తుంది, ఇది ప్రజల వద్దదే న్యాయసేవ జనాలకు ప్రతివిషయంలో అవగాహన కల్పిస్తారు. ఈ వ్యాన్ లా వీడియోస్ చూడడానికి లేడ్ టీవీ అక్కడి నుండే వీడియోస్ కాన్ఫరెన్స్ లాంటివి ఉంటాయి అన్నారు. ఈ మొబైల్ న్యాయసేవ వ్యాన్ ద్వారా ప్రజలకు న్యాయసేవ మరింత దగ్గర అతుందని ప్రజలకు ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ప్రజలకు న్యాయసేవ మరింత దగ్గర్వుతుందని జిల్లా న్యాయసేవ చేర్మెన్, సెక్రటరీ లు తెలిపారు.

# 11 లక్షల విలువైన ఎర్రచందన దుంగల స్వాధీనం

ఎర్రచందనాన్ని అక్రమంగా రవాణ చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 11 లక్షల విలువైన ఎర్రచందన దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారంతో తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలంలోని ఎలమంద సెక్షన్ పరిధిలో భాకరాపేట ఆటవీ క్షేత్ర అధికారి ఎన్ వెంకటరమణ తన సిబ్బందితో కలిసి నిఘా వేశారు. తలకోన నార్త్ బీట్ పరిధిలోని బోడే వాండ్లపల్లి రోడ్డు మార్గంలో కాపు కాయగా శుక్రవారం తెల్లవారుజామున వేగంగా వస్తున్న కారును వెంబడించగా కోటకాడపల్లి, దిన్నెల రోడ్డు మార్గంలో చిన్నగుట్ట దగ్గర స్మగ్లర్లు కారును వదిలి పారిపోవడానికి ప్రయత్నించారు. వారిలో కొంతమంది పారిపోగా తమిళనాడుకు చెందిన ఇద్దరు స్మగ్లర్లును ఫారెస్ట్ సిబ్బంది పట్టుకొని 16 ఎర్రచందనం దుంగలను, కారును స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చైతన్య, ఎఫ్‌బిఒలు రాజేష్ కుమార్, నిఖిల్, ప్రదీప్ చాంద్, సదాశివయ్య, డ్రైవర్ తేజ, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# వెస్ట్రన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కేపిహెచ్బి కాలనీ గోపాల్ నగర్ కాలనలో గల వెస్ట్రన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి భార్య మందలపు రోజారాణి జ్ఞాపకార్థం బసవతారకం ఇండో అమెరికన్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది స్త్రీ పురుషులు వచ్చి స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది. ఇలాంటి ప్రజా హితమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాయిబాబు చౌదరి కి బండి రమేష్ అభినందనలు తెలియజేశారు. సమాజంలో క్యాన్సర్ మహమ్మారి పెరుగుతుందని, ప్లాస్టిక్ ఆధారిత ఆహారాన్ని ప్రజలు ఎక్కువగా తీసుకుంటున్నారని దానివల్ల క్యాన్సర్ రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్యాన్సర్ భయముతో కాకుండా బాధ్యతతో స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా ఈ క్యాన్సర్ ని అరికట్టవచ్చని మందలపు సాయిబాబు చౌదరి తెలియజేశారు. అదే విధంగా ఆదివారం నాడు 6వ పేజ్ లో సీనియర్ సిటిజన్ బిల్డింగ్ వద్ద ఉదయం 9 గంటల నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయబడుతుందని తెలియజేశారు. ప్రజలకు బసవతారకం హాస్పటల్ యాజమాన్యం నందమూరి బాలకృష్ణ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, డాక్టర్ బిందు, శ్రవణ్ కుమారి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ అభిబ, లైన్స్ రేఖ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, సత్య, రత్నాకర్, నవీన్, త్రినాధ్, అన్నపనేని సురేంద్ర, మారుపూడి రత్న, మీసాల రాజు, సందీప్, వీరన్న బాబు, శ్రీనివాస్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 15, 2026

# రాబోయే ఎన్నికల్లో సనాతన హైందవ ధర్మ రక్షణ ఎజెండాతో ముందుకు సాగుతాం.

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 14**
ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాల పై పోరాటమే జనసేన లక్ష్యం.జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో బేతి మహేందర్ రెడ్డి పిలుపు.తెలంగాణ ప్రజల గుండెల్లో నమ్మకాన్ని, యువతలో పోరాట స్ఫూర్తిని నింపి సమాజ మార్పుతో రాబోయే జమిలీ ఎన్నికల్లో సనాతన హైందవ ధర్మ రక్షణయే ఎజెండాగా ముందుకు సాగుతామని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు. నగరంలోని వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ దేవాలయం దగ్గర జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ 2014 సంవత్సరంలో మార్చ్ 14వ తేదీన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించడం జరిగిందని, ఎన్ని అవమానాలు, ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు



సాగుతూ నేడు జనసేన పార్టీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం, విశ్వాసం పెరిగిందని, దానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడ్డారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితులుగా, దేశం హితం కోసం, సనాతన హైందవ ధర్మ రక్షణ కోసం పార్టీ ఎజెండాగా తీసుకొని రాబోయే జమిలీ ఎన్నికలకు పార్టీని ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం జరిగిందని, దానిలో భాగంగా పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈ సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ అభిమానులు, జాతీయవాదులు, హిందూత్వవాదులందరు పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని జనసేన పార్టీకి అండగా ఉండాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. ముఖ్యంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పై పోరాటం చేస్తూ, అవినీతి అక్రమాల పై ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని పవన్ కళ్యాణ్ జన సైనికులకు సూచించారని, దానిలో భాగంగా కరీంనగర్ లో అభివృద్ధి మాటున జరిగిన, జరుగుతున్న అనేక అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతామని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.
ఈ ఆవిర్భావం దినోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కాసర్ల మధుకర్ రెడ్డి, వొద్నల రాజు, సాధు మధుసూదన్ రెడ్డి, వావిలాల రోహిత్ రెడ్డి, టీ. రవీందర్ రెడ్డి, బేతి సురేందర్, బేతి రాజశేఖర్ రెడ్డి, నలుమాచు శ్రీనివాస్ రెడ్డి, చందు, వావిలాల రామ్ రెడ్డి, సురేష్ రెడ్డి, జగన్నాథ రెడ్డి. శ్రీపాల్, ఉమ్మెంతుల మదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. అనంతరం కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ ఈవో రమాదేవి స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం నాగమణి

**– ఘనంగా సత్కరించిన ఆలయ ఈవో ఎల్.రమాదేవి**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో పనిచేస్తున్న సానిటేషన్ కార్మికురాలు డబ్బు నాగమణి నిజాయితీకి నిదర్శనంగా నిలిచింది. ఆలయంలో పోయిన సుమారు నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్‌ను గుర్తించిన ఆమె, వెంటనే ఆలయ అధికారులకు అప్పగించింది. అధికారులు భక్తుడు రేసు సతీష్‌ను సంప్రదించి ఆ బ్రాస్లెట్‌ను సురక్షితంగా తిరిగి అందజేశారు. నిజాయితీగా వ్యవహరించిన నాగమణిని ఆలయ ఈవో ఎల్.రమాదేవి శనివారం ప్రత్యేకంగా సత్కరించి చీరను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఏఈఓ శ్రవణ్ కుమార్, నూగూరి నరేందర్, విజయ్ కుమార్, గోలి శ్రీనివాస్, పురాణం వంశీమోహాన శర్మ ఏడ్ల శివ సాయి, భాను, ఆగమరావు, దీటి మమత,స్వితిన్ పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీలు అంటే కెసిఆర్ కు అమితమైన ప్రేమ...

**– రామగుండం ముస్లింలకు ఉపాధి లేకుండా చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్సింగ్**
**– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి**
**– ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫా పంపిణీ**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 14:**
రామగుండం నియోజకవర్గం ముస్లిం మైనారిటీ కుటుంబాలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలను ముస్లిం మైనారిటీ క్రిస్టియన్ హిందూ సమాజంలోని ప్రతి పేదవారిని ఆదుకోవాలని లక్ష్యంతో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి మహిళలకు, వృద్ధులకు పెన్షన్లు, రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు దుస్తులు, మహిళలకు బతుకమ్మ చీరలు, దళితులకు దళిత బంధు, రైతులకు రైతుబంధు, ప్రతి ఇంటికి మంచినీరు, సాగునీరు, వివిధ వర్గాలకు ప్రభుత్వం ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షిస్తూ అమెరికాలో





ఉన్నప్పుడే విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదవారిని ఆదుకోవాలని సామాజిక సేవ ముస్లింలకు ఆటో డ్రైవర్లకు ఆపదలో ఉన్నవారికి విభిన్న వర్గాల పేదవారికి అత్యవసర ఆదుకుంటున్నానని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలోనే రామగుండంలోని యువతను ఉన్నతంగా చదువుకున్న వారికి ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం ద్వారా 25 కోట్లు అనుమతి మంజూరు చేయించానని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో సేవ చేయాలనే తపనతో ఇక్కడికి వచ్చానని తనకు వస్తున్న మద్దతు ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక అనేక ఆరోపణలు ఇబ్బందులకు కూడా గురి చేశారని గుర్తు చేశారు. రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో పేదల ఇల్లు పోలుస్తున్నారని ఇక్కడ మక్కాన్సింగ్ ఎమ్మెల్యేగా ఉపాధి పొందుతున్న నిరుపేదల గూడు, ఇల్లు కూల్చుతున్నాడని, తను మాత్రం బూడిద తదితర అక్రమ దందాలతో కోట్లు కొల్లబడుతున్నాడని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను వివిధ రకాలుగా బెదిరింపులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పేరిట ఎన్టిపిసిలో సుమారు 30 ముస్లిం కుటుంబాలు రోడ్డున పడ్డాయని గోదావరిఖని చౌరస్తా ప్రాంతంలో కూడా అధిక శాతం ముస్లింలే ఉపాధి కోల్పోయారని అన్నారు. రాబోయే రోజుల్లో కేసిఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జమీలుద్దీన్ అహ్మద్, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, మాజీ కో ఆప్షన్ మెంబెర్ తస్నింబాను, హస్సన్ చిస్థి, అబ్దుల్ ఖాదీర్, ఏజాస్, షరీఫ్, ముజీబ్, సయ్యద్ అక్బర్, అతరోద్దీన్, పర్స స్వాతి, జీనత్, బక్కి కిషన్, బొబ్బిలి సతీష్, బూరుగు వంశీ క్రిష్ణ, సాయి, బోట్ల పోచం, సిగిరి రాము, కొండా సురేష్, అనిల్, పోయిల రవి, కడమండ శ్రీహరి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుండి కొండగట్టు దాకా పాదయాత్ర చేసిన చేసిన బిజెపి బూత్ అధ్యక్షులు చిందం అంజి.

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 14**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రోజున తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం శ్రీ మహాశక్తి దేవాలయానికి బిజెపి శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. శ్రీ మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర కొండగట్టు దాకా కొనసాగింది. అయితే కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ ఆలుగునూరు పరిధిలోని (శ్రీ వెంకటేశ్వర కాలనీ) 133 పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి శనివారం రోజున జరిగిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టారు. అలుగునూరుకు శివారులో ఎల్ఎండి కాలనీకి సమీపంలో నివసించే చిందం అంజి ఉదయాన్నే స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొని అక్కడినుండి పాదయాత్రగా శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చారు. తదనంతరం మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన యాత్రలో పాల్గొని కొండగట్టు దాకా పాదయాత్ర చేసి అంజన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటే పాదయాత్రతో వచ్చి ఆంజనేయ స్వామి మొక్కు తీర్చుకుంటానని ప్రకటించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అడుగులో అడుగు వేయాలనే ఉద్దేశంతో ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు.

# కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం

## -- తలనీలాలు సమర్పించిన బీజేపీ నాయకులు

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట:**
కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతంగా పూర్తైన సందర్భంగా బీజేపీ నాయకులు అంజన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. యాత్రలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని అంజన్న స్వామి ఆశీర్వాదాలు పొందారు.
ఈ యాత్ర విజయవంతం కావడంతో బీజేపీ సీనియర్ నాయకుడు కనుమల్ల విజయ--గణపతి కొండగట్టు అంజన్న స్వామివారికి తలనీలాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. అంజన్న స్వామి కటాక్షంతో యాత్ర



విజయవంతం కావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన ఆశీర్వాద యాత్ర ప్రజల్లో మంచి స్పందన తెచ్చుకుందని తెలిపారు. యాత్ర విజయవంతం కావడం పార్టీ కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. అంజన్న స్వామి ఆశీస్సులతో రానున్న రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలపడాలని, పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ నాయకులు తలనీలాలు సమర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.
బీజేపీ నాయకులు ప్రజల ఆశీస్సులు, దేవుడి కటాక్షం ఉంటే పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో దొంతరవేన రమేష్ యాదవ్, ఉప్పుల రమేష్, టంగుటూరి రాజకుమార్, ఆవుల తిరుపతి, పిట్టాల మల్లేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
అంజన్న స్వామివారి దర్శనం అనంతరం నాయకులు ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని యాత్ర విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించారు.

# రోడ్డు విస్తరణలో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని మధ్యలోనే ప్రతిష్ఠించాలి

**–దళిత నాయకుల డిమాండ్**



**భారతీయ వెలుగు, అందోలు**
సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా, బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తాత్కాలికంగా తొలగించి, పక్కన ఉంచడంతో దళిత నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు వెడల్పు పనులు పూర్తయిన వెంటనే అంబేద్కర్ విగ్రహాన్ని మళ్లీ నడి మధ్యలోనే ప్రతిష్ఠించాలని వారు అధికారులను కోరారు. ఈ విషయంపై వట్టిపల్లి మండల దళిత నాయకులు దాసు, మండల్ మాల మహానాడు అధ్యక్షుడు చంటి, అనిల్ కుమార్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) వట్టిపల్లి మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య తదితరులు కలిసి వట్టిపల్లి ఎస్సై లవకుమార్, ఆర్ డబ్లు ఎస్ ఎ ఇ/డి ఇ,అధికారులను కలిసి తమ ప్రతిపాదనను తెలియజేశారు. అయితే అధికారులు దీనిపై అంగీకారం తెలపకపోవడంతో అంబేద్కర్ వారసులు తగిన నిర్ణయం తీసుకోవాలని దళిత నాయకులు కోరారు. "రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాక అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థలంలో మధ్యలో ప్రతిష్ఠించాలి. లేకపోతే దళిత సంఘాలు కలిసి తగిన నిర్ణయం తీసుకుంటాయి" అని నాయకులు హెచ్చరించారు.

# కారు ఢీకొని ఇద్దరికి గాయాలు...

## కేసు నమోదు చేసిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, మార్చి 14:**
మండల పరిధిలోని కోరపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కావడంతో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన పోల్సాని సంపత్ రావు (తండ్రి స్వామిరావు) పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తన కుమారుడు పోల్సాని తిరుపతిరావు తన ద్విచక్ర వాహనం ఏపీ 16 ఆర్ 4419 పై ఇంటి నుండి బయలుదేరి జగ్గయ్యపల్లి గ్రామానికి వెళ్లి తన అత్తమ్మ అయిన పొన్నగంటి రాధను తీసుకుని తిరిగి వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో కోరపల్లి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపానికి



చేరుకున్న సమయంలో బిజిగిరి షరీఫ్ వైపు నుండి వేగంగా వస్తున్న కారు ఏపీ 36 ఏహెచ్ 2691 ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ఆ కారును వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మేక వీరయ్య నడుపుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న పోల్సాని తిరుపతిరావుకు కుడి చేయికి, శరీరంలోని ఇతర భాగాలకు గాయాలు కాగా, అతనితో పాటు ఉన్న పొన్నగంటి రాధకు తల ముందు భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వారిని స్థానికులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు ఈ ప్రమాదానికి గల కారణాలను పోలీసులు విచారిస్తున్నట్లు తెలిపారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 15, 2026

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**– ఓసి జెసి జాతీయ నాయకులు, బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి**



**భారతీయ వెలుగు హుజురాబాద్:** రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని ఓసి జెసి జాతీయ నాయకులు బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఓసి జెసి నాయకులు ముచ్చ సమ్మిరెడ్డి చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని ఆరోపించారు. వేసంగి పంటలు చివర దశకు వచ్చినప్పటికీ రైతు భరోసా నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే నిదులు విడుదల చేసి రైతులకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని పోరాటాల గడ్డ హుజూరాబాద్ నుండి రైతు పోరాటం ప్రారంభమైందన్నారు. యూరియా కొనుగోలుకు యాప్ లింకు పెట్టడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యాప్ తో సంబంధం లేకుండా రైతులు నేరుగా యూరియా కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# తండ్రి కొడుకు తోసహా ముగ్గురు మృతి కొల్చారం మండలం రాంపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**– ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మా సాయి పేట ప్రతినిధి మార్చి 14**



మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను హవేలీఘనపూర్ మండలం బూర్గుపల్లికి చెందిన తండ్రి, కొడుకులు అమృత్ గౌడ్ (51), రిషివర్ధన్ గౌడ్ (13) భూపాతిపూర్‌కు చెందిన సాయి గౌడ్‌గా పోలీసులు గుర్తించారు. వీరు రంగంపేట్‌లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచార మేరకు సంఘటన స్థలానికి చేరుకోక ముందే ప్రమాద సంఘటన మేరకుముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు - - పరిశీలించిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు





**భారతీయ వెలుగు ప్రతినిధి, ఇల్లందకుంట:** ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ ఏర్పాట్లను దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శనివారం స్వయంగా పరిశీలించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు, ధర్మకర్తలతో కలిసి ఆయన ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి జరుగుతున్న పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం కమిటీ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పనులు వేగంగా చేపడుతున్నామని చెప్పారు. ఆలయ పరిసరాలను శు భ్రపరచడం, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆలయ గోపురం మరియు ప్రాంగణానికి నూతన రంగులు వేయించి ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా ప్రత్యేక పూజలు, సేవలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ నెల 25వ తేదీ నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఏప్రిల్ 6వ తేదీన ఏకాంత సేవతో ముగియనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రోజువారీ ప్రత్యేక పూజలు, వాహన సేవలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం ఈవో సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, రామ్ రెడ్డి, నారాయణరెడ్డి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ



**– కమిషనర్ అయాజ్‌ను అభినందించిన చైర్మన్ ప్రశాంత్ కుమార్**





**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట, మార్చి 14:** జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో ఇంటి పన్ను వసూళ్లలో అరుదైన రికార్డు సృష్టించి చరిత్రలో నిలిచిందని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు వరుసగా రెండు పర్యాయాలు ఇంటి పన్ను వసూళ్లను పూర్తిచేయడం జమ్మికుంట మున్సిపాలిటీ సాధించిన గొప్ప విజయమని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంతో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బందిని చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఘనంగా సత్కరించారు. పన్ను వసూళ్లలో అంకితభావంతో పనిచేసిన అధికారులకు శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆనందోత్సాహాల వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ ఇంటి పన్ను వసూళ్లను పూర్తిచేసి మంచి గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 31 గడువు ముగియకముందే మార్చి 13 నాటికే పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయడం మున్సిపాలిటీ చరిత్రలో ప్రత్యేక ఘట్టమని అన్నారు. ఇది కేవలం ఒక పరిపాలనా విజయమే కాకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని తెలిపారు.

పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తమ బాధ్యతగా భావించి సమయానికి పన్నులు చెల్లించడం ఎంతో అభినందనీయం అని చైర్మన్ పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా ఇలాంటి విజయాలు సాధ్యం కాదని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలంటే పన్ను వసూళ్లు సమయానికి జరగడం ఎంతో కీలకమని వివరించారు.

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమర్థ నాయకత్వం, పర్యవేక్షణతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని ప్రశాంత్ కుమార్ తెలిపారు. పన్ను వసూళ్ల ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించడంలో కమిషనర్ కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు.

ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పన్నులు సమయానికి చెల్లించిన పట్టణ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇంటి పన్ను వసూళ్లలో కీలకంగా పనిచేసిన మేనేజర్ జి. రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్, సూపర్వైజర్లు వికాస్, రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక, వాణి, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్లు పి. మహేశ్, బి. సదానందం, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది అందరికీ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి కృషి వల్లే ఈ రికార్డు సాధ్యమైందని అన్నారు.

భవిష్యత్తులో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చైర్మన్ తెలిపారు. రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు.

పట్టణ అభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే జమ్మికుంటను రాష్ట్రంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రభావం గోడ నిర్మాణాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ మమత నరసింహ యాదవ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయి పేట ప్రతినిధిమార్చ్ 13**







మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలగుండ్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పనులను పరిశీలించిన గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్ ఉపసర్పంచ్ మస్కూరి సత్యనారాయణ వార్డు మెంబర్లు మాట్లాడుతూ గత పరిపాలికులు గుండ్లపల్లి గ్రామానికి 20 సంవత్సరాల నుండి ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని ప్రస్తుతం గ్రామంలోని ఉన్న సమస్యల కోసం ప్రతి నిత్యం గ్రామంలో తిరుగుతూ ఎటువంటి సమస్యనైనా తాను తీర్చాలనేఉద్దేశంతోనే గ్రామంలో తిరుగుతూ తన సొంత పనులను వదులుకొని కూడా గ్రామాన్నిఅభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే తాను ఎల్లవేళలా భోజనం చేయటానికి సమయాన్ని పాటించకుండా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని తెలియజేశారు శనివారం నాడు స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రవారి గోడ పనులు ఎలా జరుగుతున్నాయి అని పరిశీలించడం జరిగిందని గ్రామంలోని ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తాను వారి యొక్క సమస్యను తీర్చడానికి ఉంటారని రాజకీయ పార్టీలుముఖ్యం కాదు మన గ్రామ ప్రజల సుఖ సంతోషాలే నాకు ముఖ్యమని ప్రతిపక్ష నాయకులు ఎటువంటి ఇబ్బందులు పెట్టిన తాను ఎదుర్కొంటానని తాను చదువుకున్నటువంటి పాఠశాల ప్రహరీ గోడ తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో నిర్మించడం ఎంతో సంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధి కోసమే తాను అధికార పార్టీలోకి వెళ్లడమే తప్ప తాను ఎటువంటి లాభా దేవీలనుఆశించి వెళ్లలేనని గ్రామ అభివృద్ధి తనకర్తవ్యం గా భావించిపనిచేయడం జరుగుతుందని గ్రామ ప్రజలు తనను అర్థం చేసుకొని ఎటువంటి చిన్న సమస్యను రాదార్థం చేయకుండా తమ దృష్టికి తీసుకువస్తే తాను సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని గుండ్లపల్లి గ్రామ ప్రజలు ఎవరో చెప్పిన మాయ మాటలు విని లేని పోనీ ఆరోపణలు చేస్తూ పోతే మన గ్రామ అభివృద్ధి ఎలా చెబుతుంది అందరం కలిసి ఉంటే మన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చని గ్రామ ప్రజల సహకారం మాకు ఎంతో అవసరమని మన గ్రామ సమస్యలు ఇతర గ్రామాలకు తెలియజేస్తే మన గ్రామానికి చెడ్డ పేరు రావడమే తప్ప మన గ్రామ పరువు ప్రతిష్టలు మన గ్రామ ప్రజలపై అన్ని ఉందని గుండ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి గ్రామంలోని ఉన్నటువంటి గ్రామ పంచాయతీ పాలకవర్గంతో గ్రామస్తులు అందరం కలిసి మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేయాలని రాజకీయం నేడు రేపు అంతే తప్ప శాశ్వతం కాదు అని నేడు నేను సర్పంచ్ గా ఉంటాను ఆ తర్వాత వేరే వారు నా పదవి లు వేరే నాయకుడు వచ్చి నా నాయకుడు ఎలా పరిపాలన చేస్తాడో తెలియని విషయం ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎవరు ఆటంకం చేయకుండా అందరం కలిసి మెలసి మనగ్రామ అభివృద్ధి కోసం అందరం పాటుపడాలని పత్రిక ముఖంగా కోరుతున్నానని గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహ యాదవ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వొడితల ప్రణవ్

**– రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో -- మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది**





**భారతీయ వెలుగు ప్రతినిధి, వీణవంక:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో శనివారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వొడితల ప్రణవ్ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది అని, ఈ నెలలో వారు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ అల్లాహ్ ప్రార్థనలు చేస్తారని అన్నారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అన్ని మతాల మధ్య ఐక్యత, సౌహార్దం పెంపొందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా మైనారిటీ మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అలాగే ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు.

అదేవిధంగా మైనారిటీ యువత స్వయం ఉపాధి పొందేందుకు సబ్సిడీపై ఎలక్ట్రిక్ బైక్‌లను కూడా అందజేస్తున్నామని తెలిపారు. మైనార్టీల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్య మరియు వ్యాపార రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు ప్రణవ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సామరస్య వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది.

ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్సై తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ పథకం రైతులు సాగుబడి చేసుకునేటువంటి పంటకు రైతుల ఖాతాలో రూపాయలు జమాయే...!!!

- తెలంగాణ రాష్ట్ర రైతులకు పంట కు పెట్టుబడి కోసం వేస్తానన్నరైతు భరోసా ఏమా యే...???
- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుద్యోగులు రైతులు బాగుపడతారని ఆశలను నిరాశ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పరిపాలన్నే వస్తుందా..???
- ఇప్పటికే స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ సర్పంచ్ వార్డు సభ్యులలో గెలుపొందిన అభ్యర్థులు..!!!
- తెలంగాణ రాష్ట్ర రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతు భరోసా వేయకపోవడంతో విరక్తిలో ఉన్న రైతన్నలు




**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 13**

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు రైతన్నలు ఎంతో బాగుపడతారు అని ఉద్దేశంతోనే గత పరిపాలికులు బి.ఆర్.ఎస్ పార్టీ అధినేతలు అధికారాన్ని పది సంవత్సరాల పాలనలో సరి అయిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా తమ స్వార్థ రాజకీయాల అహంభావంతో పరిపాలన సాగించి బి.ఆర్.ఎస్ పార్టీ అగ్ర అధినేతలు తమ సంపాదన కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రజల ను మోసం చేసి తమ ఇష్టానుసారంగా పది సంవత్సరాలు మోసపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి స్వస్తి చెప్పాలని గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పరిపాలనలో భారతదేశం ఎంతో బాగుపడిందని ఎవరికి ఏ రాష్ట్రానికి ఎటువంటి కలంకాను ఇబ్బందులు లేకుండా వారి పరిపాలన సాగినటువంటి ప్రభుత్వాన్ని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయినంక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన వస్తే గత కేంద్ర పరిపాలనాగా సాగుతుందని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలిస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను తుంగలోని తొక్కేవిధంగానే పరిపాలన సాగిస్తున్నారని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల మధ్య విభేదాలు ఆల్ముకున్నాయని చెంపపెట్టుగానే చెప్పుకోవచ్చు అనాకి నుండి కాంగ్రెస్ పార్టీ అంటే నా పార్టీ అనే ఏ ఒక్క నిజమైన నాయకునికి విలువలు ఇవ్వకుండా పార్టీలు మారిన నాయకులకే కాంగ్రెస్ పార్టీ పరిపాలన సాగిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క జిల్లా నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గాలతోనే ప్రస్తుతం రాజకీయం చేర్చదని ఏదో ఒక అభివృద్ధి పని గ్రామాలలో చేయాలి అంటే ఎవరికి వారే యమునా తీరే అనే విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ వీడని అసలైన నాయకులకు విలువలు లేకుండా పోతున్నాయని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేస్తున్నారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు నిరుద్యోగులు యువకులు విరక్తి చెందుతున్నారు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానకి గ్రామంలో జరుగుతున్నటువంటి ప్రతి ఒక్క విషయాన్ని తెలియజేసి కాంగ్రెస్ పార్టీ మునుముందు తెలంగాణ రాష్ట్రంలో ఇంకొక్కసారి పరిపాలన సాగించాలి అంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల వర్గాలను విడనాడి పార్టీ కోసం 10 సంవత్సరాలు ఓపిక పట్టిన మనం మూడు సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగుతుంది అంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అలాంటి నాయకులను కార్యకర్తలను విభజించి ఎవరికి వారే యమునా తేనె అనే విధంగా కాకుండా మన పార్టీ మన ధ్యేయం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన అంటే ఇదేనా అనే విధంగా పలు ప్రతిపక్షపార్టీ నాయకులు వేలు ఎత్తి చూపకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మెలిసిగా ఉంటేనే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేది ఉంటుందని ఎవరికి వారే అధికారం మనదే అనే విధంగా వ్యవహరించకుండా చిన్న కార్యకర్తలనుంచి కలిసి మెలిసి ఉంటేనే కలదు సుఖం అనే సామెతలు నిజంగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండాలని పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియజేస్తున్నారు ఎవరికి వారే రాజకీయం చేస్తే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి రాజకీయం జరుగుతుందో తెలియని అయోమయం పరిస్థితిలో అందరం ఉన్నామని ప్రస్తుతం కాంగ్రెస్ పరిపాలన సజావుగానే సాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు కానీ రైతు భరోసా రైతు బ్యాంకు ఖాతాలో ఇప్పటికీ లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తిలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ మోడీ రైతు ఖాతాలో వేయడంతో ఎంతో కొంత నాయకులు తెలియజేస్తున్నారు

## వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీస్ సిబ్బందికి గ్లూకోస్ ప్యాకెట్లు, మాస్కుల పంపిణీ

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట:**

వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కరీంనగర్ జిల్లా జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ గౌడ్ తెలిపారు. ప్రజల భద్రత కోసం రోజంతా ఎండలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి మాస్కులు మరియు శక్తిని అందించే గ్లూకోస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవి కాలంలో ఎక్కువసేపు ఎండలో విధులు నిర్వర్తించే సమయంలో శరీరంలో నీటి లోపం ఏర్పడి అలసట, నీరసం వంటి సమస్యలు రావచ్చని, వాటిని నివారించేందుకు గ్లూకోస్ వంటి శక్తివంతమైన పదార్థాలను తీసుకోవడం అవసరమని టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్. రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది ప్రజల భద్రత కోసం ఎండ, వర్షం అనే తేడా లేకుండా ఎల్లప్పుడూ విధులు నిర్వహిస్తారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా కార్యక్రమాల సమయంలో భద్రత కల్పించడం వంటి అనేక బాధ్యతలను



పోలీసులు నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో పోలీస్ సిబ్బంది తరచూ నీరు తాగాలని, అవసరమైనప్పుడు గ్లూకోస్ తీసుకోవాలని, శరీరానికి అవసరమైన శక్తి నిల్వ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధులు నిర్వహించే సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎండలో ఎక్కువసేపు ఉండాల్సి వచ్చినప్పుడు మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలని కూడా సూచించినట్లు తెలిపారు.

అదేవిధంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల అధికారులు శ్రద్ధ చూపడం ద్వారా వారికి మరింత ఉత్సాహం, ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందిలో ఆనందం వ్యక్తమైందని, తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి చర్యలు తీసుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు కొనసాగిస్తామని టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

వేసవి కాలంలో ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం లేని సమయంలో ఎండలో బయట తిరగకుండా ఉండాలని, ఎక్కువగా నీరు తాగాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బందికి గ్లూకోస్ ప్యాకెట్లు, మాస్కులు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ శాఖలో సేవలందిస్తున్న సిబ్బంది ఆరోగ్యం, భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

## బళ్లారి ఘటనలో కర్నూలు దంపతుల దుర్మరణం

**– అన్నమయ్య జిల్లాలో మరో ఇద్దరు మృత్యువాత**

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం చెందారు. కర్ణాటకలోని బళ్లారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కర్నూలు జిల్లాకు చెందిన దంపతులు మృతిచెందారు. మరో ఘటనలో అన్నమయ్య జిల్లాలోని ములకలచెరువు హైవే వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కర్ణాటకలోని బళ్లారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కర్నూలు జిల్లాకు చెందిన దంపతులు మృతిచెందారు. బళ్లారి సమీపంలో మృతుల కారును కర్ణాటకకు చెందిన బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆదోనికి చెందిన అనురాగ్, ఐశ్వర్య దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా గుర్తించారు. అనురాగ్, ఐశ్వర్య దంపతులు కర్ణాటకలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొల్లూరు మూకాంబిక అమ్మవారి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం తెలియడంతో బళ్లారి పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అన్నమయ్య జిల్లాలోని ములకలచెరువు హైవే గొడ్డావుల కోట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అనంతపురం జిల్లాకు చెందిన ఇద్దరు మృతిచెందారు. బొలెరో వాహనం కారును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతిచెందారు. అనంతపురం నుంచి మదనపల్లికి కారులో వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ఉద్దానం బాధితులకు ఊరట

**– అందుబాటులోకి పలాస కిడ్నీ సెంటర్**

శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవెరబోతోంది. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలాసలో చారిత్రాత్మక అడుగు వేసింది. పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, తొలి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ని నిర్వహించనున్నారు. దేశంలోని ప్రముఖ కిడ్నీ మార్పిడి నిపుణులు ప్రత్యేకంగా పలాసకు విచ్చేసి స్థానిక వైద్యులతో కలిసి ఈ క్లిష్టమైన పక్రియను విజయవంతంగా పూర్తి చేయనున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోంది. పలాస సెంటర్ అభివృద్ధికి రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసి, ఆపరేషన్ థియేటర్ల ఆధునికీకరణ, డయాలసిస్ యూనిట్లు, పోస్ట్ – ఆపరేటివ్ కేర్ సెంటర్లను బలోపేతం చేసింది. పేద రోగులకు ఎక్కువ ఖర్చుతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో పొందే కిడ్నీ మార్పిడి చికిత్సను పలాస కేంద్రంలోనే ప్రభుత్వం బాధ్యతగా నిర్వహిస్తోంది. గతంలో కిడ్నీ సమస్యల చికిత్స కోసం ఉద్దానం వాసులు విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లేవారు. ఇప్పుడు పలాసలోనే ఈ సదుపాయం రావడం వల్ల ప్రయాణ భారం తగ్గుతోండటంతో పాటు అత్యవసర సందర్భాల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు మెరుగుపడతాయి. కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ద్వారా నిరంతరం స్క్రీనింగ్ పరీక్షలు, మందుల పంపిణీ జరుగుతుంది. పేద రోగులకు ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల రూపాయలు ఖర్చయ్యే చికిత్స ఇక్కడ ఉచితంగా లేదా రాయితీపై అందుబాటులో ప్రభుత్వం తీసుకువచ్చింది.

## ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా పెరుమాండ్ల రంజిత్ ఎన్నిక

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట, మార్చి 14:**

ఇల్లందకుంట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఇల్లందకుంట గ్రామానికి చెందిన పెరుమాండ్ల రంజిత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఉప సర్పంచ్‌ల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించగా, సభ్యులంతా ఏకాభిప్రాయంతో రంజిత్ పేరును ప్రతిపాదించి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉప సర్పంచ్‌లు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా ఫోరం గౌరవ అధ్యక్షుడిగా ఆరేళ్ల రమేష్‌ను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా కోడూరి చంద్రయ్య, కాసం ఇంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాన కార్యదర్శిగా చిట్ల వినీత శ్రీనివాస్‌ను ఎన్నుకోగా, కార్యదర్శులుగా కారట్లపెల్లి అక్షయ రాజు, వట్టేపెల్లి శరత్ చంద్రలను నియమించారు. కోశాధికారిగా కనుకుల తిరుపతి రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు.



ఇక కార్యవర్గ సభ్యులుగా పెరుమాండ్ల మొండయ్య, కన్నూరి ప్రవీణ్, ఇంగిలే లక్ష్మణ్, గడ్డి మహేష్, మ్యాడద తిరుపతి రెడ్డి లను ఎన్నుకున్నారు. కొత్త కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా అభినందిస్తూ, మండలంలోని ఉప సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించేందుకు ఫోరం బలోపేతంగా పని చేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రంజిత్ మాట్లాడుతూ ఉప సర్పంచ్‌ల హక్కులు, సమస్యలు, అభివృద్ధి అంశాలపై ఫోరం తరఫున సమిష్టిగా పోరాడతామని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఉప సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మండలంలోని ప్రతి ఉప సర్పంచ్‌కు ఫోరం ఒక వేదికగా నిలిచి వారి అభిప్రాయాలను ప్రభుత్వానికి చేరవేసే విధంగా పనిచేస్తామని తెలిపారు.

తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఫోరం బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మండల అభివృద్ధి, గ్రామాల పురోగతిలో ఉప సర్పంచ్‌ల పాత్ర కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగుతామని రంజిత్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉప సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒమన్ సోహార్ నగరంలో డ్రోన్ దాడి

**– ఇద్దరు భారతీయులు మృతి**

ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మందికి గాయాలు కాగా.. వీరిలో 10 మంది భారతీయులేనని సమాచారం. ఐదుగురు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారని భారత విదేశాంగ వెల్లడించింది. వీరిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పేర్కొంది. మిగతా బాధితులు డిశ్చార్జి అయినట్లు తెలిపింది. సంబంధిత కంపెనీతోపాటు స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని, వారికి అవసరమైన సాయం అందిస్తున్నామని తెలిపింది. యుద్ధం మొదలైన తర్వాత పశ్చిమాసియా నుంచి 1.50లక్షల మంది స్వదేశానికి వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి (గల్ఫ్ విభాగం) అసీం మహాజన్ వెల్లడించారు. డ్రోన్ దాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఆయన తెలపలేదు. ఒమన్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. సోహార్‌లో రెండు డ్రోన్ దాడులు జరిగాయి. ఇందులో ఒకటి అల్ అవీ ఇండస్ట్రియల్ జోన్‌ను తాకింది. ఇక్కడ పనిచేసే ప్రవాసుల్లో ఇద్దరు మృతిచెందినట్లు పేర్కొంది. తాజా ఘటనతో పశ్చిమాసియా ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల సంఖ్య ఐదుకి చేరినట్లయ్యింది. అయితే, ఒమన్‌లో మాత్రం ఇదే తొలిసారి. అంతకుముందు మర్చంట్ నౌకల్లో జరిగిన దాడుల్లో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## తాలేల్మ గ్రామంలో ఘనంగా మల్లన్న స్వామికి బోనాల సమర్పణ



– కురుమ సంఘం అధ్యక్షులు బోడోల్ల మల్లేశం

**భారతీయ వెలుగు, అందోలు**

అందోల్ మండలం తాలేల్మ గ్రామంలో శనివారం. కురుమ సంఘం ఆధ్వర్యంలో. దేవదేవుని మల్లన్న స్వామి ప్రతమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో కులాలకు అతీతంగా డోలు చప్పుల్లతో



పోతరాజుల ఆటలతో వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు బోడోల్ల మల్లేశం, మాట్లాడుతూ మా తాలేల గ్రామంలో గ్రామస్తుల సహకారంతో. కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా మల్లన్న స్వామి దేవాలయం గత సంవత్సరం నిర్మించి బ్రాహ్మణోత్తములచే. విగ్రహ ప్రతిష్టాపన జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం ప్రతమ సంవత్సరం సందర్భంగా స్వామి వారికి ఘనంగా జాతర నిర్వహిస్తున్నామని, ఆయన అన్నారు.



స్వామివారికి ఇలాగే ఐదు సంవత్సరాల వరకు జాతర నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మా గ్రామంలోని వచ్చే ఏడు సకాలంలో వర్షాలు కురిసి నిండుగా పంటలు పండాలని, బోనాలు సమర్పించిన నా ఆడపడుచులను సుమంగళిగా, సుఖశాంతులతో. ఉండాలని ఆ మల్లన్న స్వామి ఆశీస్సులు నా ఆడపడుచులపై ఎల్లవేళలా ఉండాలని. ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బోడొల్ల సంగమేశ్ శంకర్ క్రిష్ణ మల్లేశం విఠల్ కురుమ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సారు ప్రిన్సిపాలా....? విలేఖరా...?

**విలేకర్ అంటూ భారీ ప్రచారం...!**
**నియమ నిబంధనలు నీల్.. మేకలు ఫుల్**
**ప్రశ్నిస్తే పెద్ద విలేకరునంటూ తప్పు దోవ**
**అనేక కేంద్రాలకు సారే ఇంచార్జ్.....!!!**
**భాష ప్రవర్తన కూడా వీధి రౌడీల ప్రసంగం**

కొత్తగూడెం మార్చ్ 14 భారతీయ వెలుగు

విద్యార్థుల క్రమశిక్షణ, విద్యాభ్యాసం, ఉపాధ్యాయుల పరిరక్షణే కాదు పాత్రికేయారంగంలో కూడా ముందుకి దూసుకుపోతా ఉంటానని చెప్పుకొస్తున్న సంఘటనలు కొత్తగూడెం జిల్లాలో వెలుగులోకి వస్తున్నాయి, విద్యార్థులకే కాదు మూగజీవాలకు విద్యాభ్యాసం నేర్పగల సత్తా ఉందని నిరూపిస్తున్న వాస్తవాలు జారే ఆదినారాయణ నియోజకవర్గంలో ఉత్పన్నమవుతున్నాయి,

సారు మాట్లాడే భాష తీరు మాత్రం వీధి రౌడీలా ఉండటం , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితులు ఎదురవుతున్న సందర్భాలు




అనేకంగానే ఉన్నాయి,

పశువులను ప్రిన్సిపాలే మేపుతున్నారా, లేక విద్యార్థులతో వెట్టి చాకిరి చేపిస్తున్నారా అన్న సందేహాలు అనేకంగా ఆలోచింపదగ్గ విషయాలుగా మండలంలో మారుతున్నాయి,

ప్రభుత్వ నియమ నిబంధనలా ప్రకారం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు పరిశీలన కోసం వెళ్ళిన సామాన్య మానవులకు చేదు అనుభవమే ప్రిన్సిపాల్ ద్వారా వ్యక్తమైనది,

పరిస్థితులను అనుకూలించి ఏకంగా ప్రిన్సిపాల్ మాట్లాడే భాష తీరుపై ప్రిన్సిపాల, పాత్రికేయుడా, వీధి రౌడీనా అనే అనుమానాలు పరిపూర్ణంగా సంక్షోభవిస్తున్నాయి,

తెలుగు సినిమా హీరో ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ నటించిన బన్నీ సినిమాలో సన్నివేశం మాట్లాడే ప్రసంగం ప్రస్తుతం మండలంలో ప్రత్యక్షమవుతుంది గతంలో నేను పెద్ద దాదా, రౌడీ అనే విశ్లేషాలు నేడు నేను పాల్వంచ విలేకర్ల కాలనీలో ఉంటాను నా తడాఖా అక్కడ చూపిస్తా నాకు అనేకమంది విలేకరులు సపోర్టు ఉన్నది, ముడుపులు చెల్లించైనా కథనాలు రాపిస్తా (ఏకంగా ఓ ప్రధాన పత్రిక పేరు చెబుతూ, ఆ పాత్రికేయుడు తన తరగతి గది మిత్రుడు) అని చెప్పుకొస్తా ఉండటం, లేదంటే నేనే పెద్ద పాత్రికేయుడు నేనే నీపై కథనాలు రాస్తా నన్నేమీ చేయలేవు, విద్యార్థులకు విద్యాభ్యాసం మాని తన బయోగ్రఫీ అంటూ చెప్పుకొస్తా ఉండటం ప్రస్తుతం ఆలోచింపదగ్గ విషయంగా మారింది,

# రోడ్డు ప్రమాద నివారణకు తగు సూచనలు:ఎస్.ఐ రమేష్

భారతీయ వెలుగు కుల్కచర్ల

రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి పౌరుడి బాధ్యత. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చు కుల్కచర్ల ఎస్.ఐ.రమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనం నడపరాదు డ్రైవర్‌కు వాహనంపై నియంత్రణ తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని ఆయన తెలిపారు. మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. ఇది మీ ప్రాణానికే కాక ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అని తెలిపారు.వాహన బీమా ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉండటం తప్పనిసరి. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ లేకపోతే ఆర్థిక నష్టం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వాహనదారులు తమ వాహన బీమాను ఎప్పటికప్పుడు పునరుద్ధరించుకోవాలి అన్నారు.ట్రిపుల్ రైడింగ్ మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించడం ట్రాఫిక్ నిబంధనలకు



విరుద్ధం.ఇలా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మోటార్ సైకిల్ పై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలి.హెల్మెట్ లేకుండా ప్రయాణించడం హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమైనది. ప్రమాదం జరిగినప్పుడు తల గాయాల నుండి రక్షణ కలిగించేది హెల్మెట్ మాత్రమే. కాబట్టి డ్రైవర్ వెనుక కూర్చున్న వ్యక్తి ఇద్దరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.ఓవర్ లోడ్ వాహనాలు వాహనాలలో సామర్థ్యానికి మించి సరుకులు లోడ్ చేయడం వల్ల వాహనం నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇది ప్రమాదాలకు కారణమవుతుంది. కాబట్టి వాహనదారులు నిబంధనలకు అనుగుణంగా మాత్రమే లోడును మోసుకెళ్లాలి.అదనపు ప్రయాణికులను ఎక్కించుకోవడం ఆటోలు, ట్రాక్టర్లు ఇతర వాహనాలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం ప్రమాదకరం. ఇలాంటి చర్యలు రోడ్డు ప్రమాదాలకు దారితీస్తాయి. కాబట్టి వాహనదారులు నిర్ణయించిన పరిమితిలోనే ప్రయాణికులను తీసుకెళ్లాలి.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులకు సహకరించాలి. మీ కుటుంబ సభ్యుల భద్రత కోసం జాగ్రత్తగా వాహనం నడపండి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద కుటుంబాల్లో పెళ్లి వెలుగులు.....

**కల్యాణ లక్ష్మి'తో కొండంత అండ**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**160 మంది లబ్ధిదారులకు రూ.1.60 కోట్ల చెక్కులు పంపిణీ....**

(భారతీయ వెలుగు) 14 మార్చ్ షాద్‌నగర్

షాద్ నగర్ పేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకం నిజంగా వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా మారిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్, చౌదరిగూడ, కొందుర్గు మండలాలు మరియు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధికి చెందిన మొత్తం 160 మంది లబ్ధిదారులకు రూ.1,60,18,560 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.షాద్‌నగర్ మున్సిపాలిటీకి చెందిన 20



మంది లబ్ధిదారులకు రూ.20,22,320,కొందుర్గు, చౌదరిగూడ, ఫరూఖ్ నగర్ మండలాలకు చెందిన 140 మంది లబ్ధిదారులకు భారీ ఎత్తున చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు సజావుగా జరగాలని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు."ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు... పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తున్న ఒక గొప్ప భరోసా" అని ఆయన పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందాలని, దరఖాస్తు చేసుకున్న వెంటనే త్వరితగతిన చెక్కులు అందేలా



అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, తహసిల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు కొప్పునూరి ప్రవీణ్, శ్రావణి, మురళీమోహన్, పెంటయ్య, బచ్చలి నరేష్, దిలీప్, నేతలు మాధవులు యాదవ్, జయప్రకాష్ పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాల సర్పంచ్‌లు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ ఆఫీస్ విజయనగరం బ్రాంచ్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

**మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేసిన మహేంద్ర హాస్పిటల్స్ సిబ్బంది**

విజయనగరం ( భారతీయ వెలుగు):-

విజయనగరం కంటో న్మెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ ఆఫీస్ బ్రాంచ్ లో విజయనగరం మహేంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర హాస్పిటల్ లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ బి. మహేంద్రగిరి హాజరై సుమారు 150 మంది బ్యాంకు ఉద్యోగులకు ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, 2డి, ఎకో పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. హాస్పటల్ డాక్టర్ మహేంద్రగిరి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, ఖాతాదారులు కు సూపర్ స్పెషాలిటీ వైద్య



సేవలు అందించే లక్ష్యంతో ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించామన్నారు. మహేంద్ర హాస్పిటల్ లో పండగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటలు అన్ని రకాల వైద్య సేవలు అందుతాయి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనారోగ్యాలు చెప్పి రావడంలేదని, వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బులు విరివిగా వస్తున్నాయని అని అన్నారు. రీజనల్ మేనేజర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పి తమ స్టాప్ ఆరోగ్యం కోసం ఈ విధంగా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని అని అన్నారు. ఇదివరకే మా బ్రాంచ్ లో బ్లడ్ డొనేషన్



క్యాంపు కూడా పెట్టామని ఇలాంటి మంచి కార్యక్రమాలు సమాజంలో చాలా ఉపయోగం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మహేంద్ర హాస్పిటల్ డాక్టర్ బి. ప్రశాంతి( గైకాలజిస్టఅబ్స్టె?ట్రీషియన్ ), డాక్టర్ కె. జయశంకర్ కృష్ణ ( జనరల్ మెడిసిన్) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ మేనేజర్ సురేష్ బాబు, స్టేట్ బ్యాంక్ ఆఫీసర్ అసోసియన్ రీజనల్ సెక్రటరీ డి. మృదుల, జోనల్ సెక్రెటరీ ఎం. రమేష్, స్టేట్ బ్యాంక్ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మా కౌన్సిలర్ మంచివాడు..కితాబ్ ఇచ్చిన చిన్నారులు..!

భారతీయ వెలుగు పరిగి

పరిగి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో చిన్నారులు ఆడుకోవడానికి ఆటస్థలం లేక ఇబ్బంది పడుతుండడం గ్రహించిన కౌన్సిలర్ ఎండి. ఎజాస్ వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో హౌసింగ్ బోర్డ్ లో గల ఖాళీగా ఉన్న కొంత స్థలంలో చెట్లను తొలగించి శుభ్రం చేసి ఇవ్వడం



జరిగింది. చిన్నారులు మాట్లాడుతూ మేము ఎక్కడ ఆటలాడినా మమ్మల్ని అందరూ తిట్టేవారు అని మున్సిపల్ సిబ్బంది తో కలిసి చదును చేయించినందుకు పిల్లలందరూ సంతోషంతో కౌన్సిలర్ ఎజాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వినోద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ కోసం పడి కాపులు..!



భారతీయ వెలుగు/ పరిగి

ఆన్ లైన్ లో వంట గ్యాస్ బుక్ కావకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్యాస్ బుకింగ్ కావడం లేదంటూ పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.శనివారం పరిగి పట్టణంలోని కోర్టు చౌరస్తాలో పంపిణీ చేసినందుకు ఆటో వచ్చిన వెంబడే ఖాళీ సిలిండర్లతో ఆటో వద్దకు పరిగెత్తిన వినియోగదారులు.గ్యాస్ కొరకు వినియోగదారులు ఉదయం నుండే వచ్చి గ్యాస్ సిలిండర్ తో ఎదురుచూస్తున్న పరిస్థితి ఏర్పడింది.బుకింగ్ చేసుకున్నా కూడా త్వరగా రావడం లేదు అని వినియోగదారులు అసహనం వ్యక్తం చేశారు.

## కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ:ఎమ్మెల్యే





భారతీయ వెలుగు/పూడూర్

బీజాపూర్ నేషనల్ హైవే రోడ్డు నుండి పూడూరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వరకు నిర్మించిన నూతన మట్టి రోడ్డును పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ అనంతరం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు రూపాయలు 52,0 6,0 3 2 విలువగల కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనపూర్ శివరామలింగేశ్వర దేవస్థానానికి 1,50,000 డొనేషన్

**దైవభక్తి చాటుకున్న ఎన్నారై భార్గవ్ చౌహన్ అట్లాంటా**

భారతీయ వెలుగు/కుల్కచర్ల



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో శివరామలింగేశ్వర దేవస్థానం నిర్మాణంలో పూర్తి కావస్తున్న సందర్భంగా దేవాలయ పెయింటింగ్ కలర్స్ లక్ష యాభై వేలు డొనేషన్ చేసిన భార్గవ్ చౌహన్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్ అభినందించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ.. విదేశీ ఎలా ఉంటుందో కూడా తన దేశంపై మమకారంతో ఆధ్యాత్మికంగా అందరూ కలిగి ఉండాలి అందరూ ఆ శ్రీరామచంద్రుడిని శివపార్వతులను ఆదర్శంగా తీసుకోవాలి ధర్మం నిలబడాలని ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి భాగ్యసభమైనందుకు వారు ప్రత్యేకంగా ఆలయ కమిటీ నుంచి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చీపిరి రాములు, రామచంద్రయ్య,ల్యగల బాబు,శ్రీనివాస్ గౌడ్, రామ్మోహన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

**గోమాత ప్రచార కమిటీ సభ్యులు ధర్మోజి హేమంత్, శివరామలింగేశ్వర గోశాల సభ్యులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్**

భారతీయ వెలుగు కుల్కచర్ల



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో శివరామలింగేశ్వర గోశాలను సందర్శించారు. గోమాత గౌరవ ప్రచార భారతదేశం మొత్తం ప్రచారంలో భాగంగా ఘనపూర్ గ్రామంలో రామలింగేశ్వర గోశాల సందర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..గోవధ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి గోమాతని జాతీయ జంతువుగా ప్రకటించాలి గోతులకు పాల్పడే వారికి, ఆవులను అక్రమ రవాణా పాల్గొన్నారు. ఆవులను అక్రమంగా రవాణా ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నప్పుడు వాటికి విడుదల ఉండకూడదు వాటిని శాశ్వతంగా జప్తి చేయాలి గోవుల రక్షించాలని గోవద చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి అని గోసేవకు ప్రభుత్వం సహకరించాలని ఏప్రిల్ 27వ తేదీ ఢిల్లీలో దీక్ష పూనుకోవడం జరుగుతుంది. అన్ని రాష్ట్రాల నుండి అన్ని గోసంరక్షకులు రావాలని పిలుపునిచ్చారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 15, 2026

## షాద్ నగర్ మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో 'ప్రోటోకాల్' రగడ: కమిషనర్‌పై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఫైర్!






**మార్చి 14/భారతీయ వెలుగు షాద్ నగర్:**
మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశం రాజకీయ సెగలతో వేడెక్కింది. అభివృద్ధి పనులపై చర్చించాల్సిన వేదిక కాస్తా.. ప్రోటోకాల్ వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ప్రతిపక్ష సభ్యులకు కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వేక్తం చేశారు బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష కౌన్సిలర్లకు మైక్ ఇచ్చేందుకు అధికారులు నిరాకరించారు. ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చే హక్కును కాలరాయడంపై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కడం సరికాదని, వారిని మాట్లాడనివ్వకపోతే సభకు అర్థం లేదని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.ప్రోటోకాల్ పాటించడంలో మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారని, ఇలాంటి ధోరణి పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.మున్సిపల్ సభ అంటే అందరి అభిప్రాయాలను వినే వేదిక. ఇక్కడ అధికార, ప్రతిపక్ష వివక్ష చూపడం తగదు. ప్రోటోకాల్ పాటించని పక్షంలో చర్యలు తప్పవు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎమ్మెల్సీ ఆగ్రహంతో ఒక్కసారిగా అప్రమత్తమైన మున్సిపల్ కమిషనర్, తన వివరణ ఇచ్చారు. పొరపాట్లు దొర్లకుండా చూసుకుంటామని హామీ ఇస్తూ.. ఇకపై జరగబోయే ప్రతి మున్సిపల్ కార్యక్రమంలో ప్రోటోకాల్ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరిస్తామని సభకు విన్నవించారు.దీంతో కొంతసేపు ఉద్రిక్తంగా ఉన్న వాతావరణం సద్దుమణిగింది.

# రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి గారు

**A.S రావు నగర్ డివిజన్ డి.ఎ.ఇ కాలనీ జామా మసీదు**
**H B కాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీ మసీదు - మహమ్మదీయ**
**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి గారు**
**రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.**
**శనివారం ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాల పంపిణీకి పరమేశ్వర్ రెడ్డిగారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.**





**దొంతి నవీన్ కుషాయిగూడ రిపోర్టర్**
ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్లు ధనపాల్ రెడ్డి గారు, బొంతు శ్రీదేవి గారు,సీతారాం రెడ్డి గారు, అంజి రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్ రాజేందర్ గారు ,విట్టల్ నాయక్,నాగిళ్ల బాల్ రెడ్డి, పెద్ది నాగరాజ్, పెద్ది శ్రీను, అజీజ్, బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, బాషా, లింగం, మల్లా రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నరేందర్, సంతోష్ చారి, క్రాంతి, టిల్లు,ప్రకాష్ రెడ్డి, గోపాల్ యాదవ్,చౌదరి,గుణ షేకర్, రాజు,హీరాలాల్ నాయక్
ఎ దీ కాలనీ డివిజన్
మజీద్ కమిటీ: సలీమ్, తాహెర్, పాషా, అక్బర్
డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య, కప్రా సాయికిరణ్ గౌడ్, రాయని ఉదయ్ కిరణ్, శ్రీనివాస్ ముదిరాజ్, అనిల్ గుప్తా, సుబ్బు, సురేష్ గౌడ్, వెంకట్, అప్పరో, మల్లేష్, సమయ, గణేష్, రమేష్, జోష్, మూసాల శ్రీనివాస్ రెడ్డి, రూపేందర్ రెడ్డి, కృష్ణ నాయక్. ముజీబ్, జానీ బాయ్, బాలరాజు,పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన

**అందె జంగరాజ్ ముదిరాజ్**
**గ్రేడ్ వన్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్**

**షాద్‌నగర్ /మార్చి 14/భారతీయ వెలుగు**



నియోజకవర్గంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు అందే జంగరాజ్ ముదిరాజ్ శుభాశీస్సులు తెలిపారు. పరీక్షలను ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా రాయాలని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకునే ఈ కీలక సమయంలో ఏకాగ్రతతో పరీక్షలు రాసి విజయాన్ని సాధించాలని ఆయన కోరారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆనందాన్ని పంచే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం




**దొంతి నవీన్ కుషాయిగూడ రిపోర్టర్**
రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆనందాన్ని పంచే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం కుషాయిగూడ డివిజన్ పరిధిలోని ణూజు కాలని లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు పాల్గొని అర్హులైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సోదరభావం, సహనశీలత, సేవాభావానికి ప్రతీక అని అన్నారు. ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఆధ్యాత్మికంగా ముందుకు సాగే ఈ పవిత్ర కాలంలో వారికి ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు గారు బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఫైర్!

**బడ్జెట్ సమావేశంలో ప్రోటోకాల్ రగడ.. సభ్యులకు మైక్ ఇవ్వకపోవడంపై ఆగ్రహం**



**(భారతీయ వెలుగు)14మార్చ్ షాద్ నగర్**
షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన 2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం వాడివేడిగా సాగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సునీత గారి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని, ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కడం సరికాదని ఆయన మండిపడ్డారు.

### ప్రోటోకాల్ పాటించాల్సిందే..

సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే సభ్యులు తమ పట్ల జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘనలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన నవీన్ రెడ్డి.. "వార్డు సభ్యులు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారి వార్డు సమస్యలపై వారికి పూర్తి అవగాహన ఉంటుంది. సభ్యులను కాదని ఇతరుల నుండి వర్క్ ప్రపోజల్స్ తీసుకోవడం వారిని అవమానించడమే. ఇకపై ప్రతి వార్డులో జరిగే ఏ పనికైనా సంబంధిత కౌన్సిలర్ నుండే ప్రపోజల్స్ తీసుకోవాలి" అని కమీషనర్‌ను ఆదేశించారు.

### మైక్ ఇవ్వకపోవడంపై అభ్యంతరం

సమావేశంలో తమ సమస్యలను విన్నవించుకోవడానికి సభ్యులకు మైక్ కేటాయించకపోవడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు.
ప్రజల సమస్యలను సభ దృష్టికి తెచ్చే హక్కు సభ్యులకు ఉంటుంది.
మైక్ ఇవ్వకుండా వారి గొంతు నొక్కడం ప్రజాస్వామ్య విరుద్ధం.
రాబోయే సమావేశాల్లో ప్రతి సభ్యునికి తమ సమస్యలు చెప్పుకోవడానికి మైక్ అందుబాటులో ఉంచాలి.

### నూతన కౌన్సిలర్లకు సన్మానం

బడ్జెట్ సమావేశం సందర్భంగా మున్సిపాలిటీలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన కౌన్సిలర్లను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఉన్నతాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆత్మీయ ఆకాంక్ష..

**పరిగి సుందర్ రాజ్ రంగారెడ్డి జిల్లా అడ్వకేట్**

**భారతీయ వెలుగు /14 మార్చి /షాద్ నగర్**



ప్రియమైన విద్యార్థినీ విద్యార్థులకు.. మీరు రాసే ఈ పరీక్షలు కేవలం మార్కుల కోసం మాత్రమే కాదు, మీ బంగారు భవిష్యత్తుకు వేసే తొలి అడుగులు. మీ విజయ సూత్రాలు.. పరీక్షా కేంద్రాలకు నిర్దేశించిన సమయం కంటే ముందే చేరుకోండి. ఒత్తిడిని దరిచేరనీయకండి. ప్రశాంతమైన మనస్సుతో సమాధానాలు రాయండి.నేను సాధించగలను అనే నమ్మకంతో పరీక్ష రాయండి.శ్రమ నీ ఆయుధమైతే.. విజయం నీ బానిసవుతుందిపదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరూ అద్భుతమైన ఫలితాలు సాధించి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..శుభాకాంక్షలతో ఆల్ ద బెస్ట్ తెలియజేశారు

## పరిగిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

**భారతీయ వెలుగు పరిగి**





పరిగి పట్టణంలోని శారద గార్డెన్ వన్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ (తోఫా) పంపిణీ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు (కమల్), కౌన్సిలర్లు బాదాం అఖిల శ్రీనివాస్, అభిబ్ ఉన్నిసా అయూబ్, లక్ష్మీ చంద్రయ్య, ఆరిఫ్ పటేల్, అక్కమ్మ బాలరాజ్, సునీత శశాంక్ రెడ్డి, రవికుమార్, శ్రీనివాస్, నరేష్ , ఆంజనేయులు,నాయకులు గమోని శ్రీనివాస్,పాలాది శ్రీనివాస్,అక్బర్, చిన్న నరసింహులు,రాకంచెర్ల సర్పంచ్ పెంటయ్య, మన్నెగూడ సర్పంచ్ అజీమ్ పటేల్,ఆనం ఆంజనేయులు, గొల్ల మల్లేష్ యాదవ్, రియాజ్, గని భాయ్, మాణిక్యం ,రాధాకృష్ణారెడ్డి, మోహిష్, సర్వర్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో సీసీ రోడ్లు సైడ్ డైన్లు పరిశీలించిన సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి

**భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చ్ 14**



చేగుంట పట్టణ కేంద్రం లో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వార్డ్ మెంబర్స్ ఆధ్వర్యంలో లో జరుగుతున్న వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, అనంతరం పలు వార్డుల్లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డరైన్ పనులను పరిశీలించారు,పట్టణ కేంద్రం లో ఇంకా జరగాల్సిన అభివృద్ధి పనులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ లను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగల్ రావు, మార్కెట్ కమిటీ మెంబెర్స్, స్థానిక వార్డ్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, సంద్రుగు శ్రీకాంత్,, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను పట్టుకున్న తాసిల్దార్ శివప్రసాద్

**భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చ్ 14,**






మండలం లోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన, వాణిజ్య అవసరాలకు వాడుతున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై స్థానిక తహసీల్దార్లు శివప్రసాద్, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి , ఆకస్మిక తనిఖీలు చేపట్టి,చేగుంట పట్టణ కేంద్రం లోని శ్రీ కృష్ణ గ్రాండ్ హోటల్03,,సమ్మెర్ ప్రీతీ షేర్ పంజాబీ ఫ్యామిలీ దాబా 04, తెలంగాణ ఫ్యామిలీ ధాబా లో 03, మక్కారాజ్ పేట్ వై జంక్షన్ ధాబా వద్ద 05,మండలం లో మొత్తం 12 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు .
చేగుంట పట్టణ ప్రాంతాల్లో ప్రైవేట్ కంపనీలు ఉండడం వల్ల, ఇక్కడ వరస కార్మికులు రావడం వల్ల గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, గ్యాస్ రిఫీలింగ్ నిర్వహకులకు, మిర్చి హోటల్ లకు అధిక రూపాయలకు అక్రమ రవాణా చేస్తూ, ప్రజలదనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని,వీరి పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

### తాసిల్దార్ శివప్రసాద్

చేగుంట తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో గృహ అవసర గ్యాస్ కు ఎటువంటి కొరత లేదు అని,మున్ముందు అవసరములకు కావలసిన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ఇట్టి విషయములో ఎవరును భయభ్రాంతులకు గురికాకూడదని, ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్నటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 15, 2026

# ఘనంగా శ్రీ శ్రీ అంబ భవాని మాత 39వ వార్షికోత్సవాలు



**భారతీయ వెలుగు/ పరిగి**
శ్రీ శ్రీ అంబ భవాని మాత 39 వ వార్షికోత్సవంలో భాగంగా గ్రామ పెద్దలు భక్త బృందం గ్రామస్తుల స్వాగతం పిలుపుమేరకు పార్టీలకు అతీతంగా పరిగి మండలం కాడ్లాపూర్ గ్రామంలో...39వ వార్షికోత్సవంలో భాగంగా శనివారంతో మొదలైన పూజా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఉదయం 6 గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ, నవగ్రహ పూజ, కలశ చెంబు తదుపరి అమ్మవారికి పంచామృత అభిషేకము , అలంకరణ మంగళహారతి కార్యక్రమాలు జరుగును.మాతృమూర్తి వేముల శంకరమ్మ యోగిని, ఆమె శిష్యుడు భీమయ్య పంతులుకు గురుపూజ కార్యక్రమం నిర్వహించబడును. అనంతరం 11 గంటలకు సకల ఐశ్వర్య శ్రీ శ్రీ మహాలక్ష్మి దేవి ఆహ్వానము ప్రారంభమగును. తరువాత ఆధ్యాత్మిక ప్రవచనములు, పూర్ణాహుతి, తీర్థప్రసాదాలు, వితరణ అమ్మవారికి భక్తులు తెచ్చిన బోనాల నివేదన అన్నదాన కార్యక్రమం జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.కావున భక్తులకు
నిత్య అన్నదాన కార్యక్రమం జరుపబడును.
వివిధ గ్రామాలకు చెందిన భజన మండలిచే భజన కార్యక్రమాలు ఉంటాయి కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

# ఇటికే భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు

### ముందస్తు బుకింగ్‌తో అధికారుల ఏర్పాట్లు

### అన్‌లైన్ బుకింగ్ ద్వారా అందుబాటులో సేవలు

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో శ్రీరామనవమి ప్రధానమైనది. 'దక్షిణ అయోధ్య'గా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి రోజున నిర్వహించే ఈ వార్షిక కళ్యాణ వేడుకను కళ్లారా వీక్షించేందుకు దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. రామదాసు కీర్తనలతో మార్మోగే భద్రాద్రి గిరులు, గోదావరి నది తీరాన జరిగే ఈ అద్భుత ఘట్టం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఏడాది మార్చి 19న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 2 వరకు వైభవంగా సాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా ఈసారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనుకునే భక్తుల కోసం టికెట్ బుకింగ్ , రాలేని భక్తుల కోసం ఇంటికే తలంబ్రాలను పంపే వినూత్న ఏర్పాట్లు కూడా సిద్ధమయ్యాయి. ఈ మహోత్సవంలో అత్యంత ముఖ్యమైన శ్రీ సీతారాముల వార్షిక కళ్యాణం మార్చి 27న జరగనుండగా, మరుసటి రోజు అనగా మార్చి 28న శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఆలయ అధికారులు ప్రత్యేక సెక్టార్లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం భక్తులు భద్రాచలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. వెబ్‌సైట్ హోమ్ పేజీలోని 'శ్రీరామనవమి టికెట్' లింక్‌పై క్లిక్ చేసి, తమకు నచ్చిన కళ్యాణం లేదా పట్టాభిషేకం సెక్టార్‌ను ఎంచుకుని నిర్ణయించిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ సదుపాయం లేని వారు మార్చి 15 నుంచి భద్రాచలం రామాలయ ప్రధాన కౌంటర్, తానీషా కళ్యాణ మండపం, గోదావరి బ్రిడ్జీ వద్ద ఉన్న దేవస్థానం
విచారణ విభాగం లేదా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా నేరుగా టికెట్లు పొందవచ్చు.
దూర ప్రాంతాల్లో ఉండి భద్రాచలానికి రాలేని భక్తుల కోసం కూడా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ. 5,000 లేదా రూ. 1,116 టికెట్లు బుక్ చేసుకుంటే, వారి గోత్ర నామాలతో ఆలయంలో కళ్యాణం నిర్వహిస్తారు. అంతేకాకుండా, స్వామివారి ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇళ్లకే చేర్చేందుకు ఞఉఞఖిఅ లాజిస్టిక్స్ విభాగం ప్రత్యేక సేవలను అందిస్తోంది. రూ. 151 చెల్లించి సమీప ఆర్టీసీ కౌంటర్లలో లేదా ఆన్‌లైన్ ద్వారా తలంబ్రాలను బుక్ చేసుకుంటే, ఉత్సవాల అనంతరం వాటిని ఇంటికే డెలివరీ చేస్తారు. ఈ ఏడాది సుమారు 5 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు, 2 లక్షల చిన్న లడ్డూలు , 3 వేలకు పైగా మహా లడ్డూలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలు వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సు సర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చాయి.

# పారా అథ్లెట్ పోటీల్లో జిల్లా అథ్లెట్ల అద్భుత ప్రదర్శన

వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్లు ఏ.లోకేష్, పి.మమత ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మార్చి 11 నుంచి 14 వరకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోటీలు జరిగాయి. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఏ.లోకేష్ ఎఫ్-46 విభాగం) తన ప్రతిభను చాటుతూ జావెలిన్ త్రో, షాట్‌పుట్ విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని చాటారు. పి.మమత కూడా అసాధారణ ప్రతిభ కనబరిచి షాట్‌పుట్, జావెలిన్‌త్రో విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. వారి విజయంపై క్రీడా అధికారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని వెల్లడించారు.

# జాఫర్ పల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్




**భారతీయ వెలుగు పరిగి**
పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక భాగంగా నర్సరీ క్లీనింగ్, షేర్ నెట్ వేయించిన సర్పంచ్ మహేష్ కుమార్.ఈ కార్యక్రమంలో..ఉప సర్పంచ్ అంజయ్య ,వార్డ్ నెంబర్ భారతమ్మ శ్రీనివాస్,లలిత పెంటయ్య, సత్తయ్య, గ్రామ యువకులు శివకుమార్, పంచాయతీ కార్యదర్శి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా చీర్ల కృష్ణయ్య సాగర్ ..



**భారతీయ వెలుగు వనపర్తి ప్రతినిధి మర్చి 14 :**
వనపర్తి పట్టణ మర్రి కుంట శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా చీర్ల కృష్ణయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి గుంటి చిన్న మన్యం సాగర్, కోశాధికారి చీర్ల దేవేందర్ సాగర్, ఉపాధ్యక్షులు చీర్ల మన్యంకొండ సాగర్ గా శుక్రవారం రోజు మరికుంట కాలనీ ప్రజల సమక్షంలో సాగర సంగం మండల అధ్యక్షులు 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని,నూతనంగా ఏర్పడిన ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సాగర సంగం సభ్యులు మరికుంటా గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రానికి స్వంత ఖర్చులతో వాహన సదుపాయం కల్పించిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి

**నారాయణ పేట జిల్లా మార్చి 14,(భారతీయ వెలుగు):**



గున్ముక్ల గ్రామానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి తన స్వంత ఖర్చుతో గున్ముక్ల, మంత్రోనిపల్లి, ఎంనోనిపల్లి గ్రామాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేర్చడానికి రెండు వాహనాలను సమాకూర్చారు. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గున్ముక్ల గ్రామం నుండి ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి సరైన రవాణా సౌకర్యం లేనందువల్ల గత నాలుగు సంవత్సరాల మాదిరిగా ఈ సంవత్సరం కూడా రవాణా సౌకర్యం కల్పించానని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సూచన మేరకు బాలురు మరియు బాలికలకు వేరువేరుగా వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఈ సదుపాయాన్ని కలిపిస్తున్న ప్రవీణ్ రెడ్డి ని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు..

# కొండి గారి రాములకు ఘనంగా నివాళు లర్పించిన సిపిఐ నాయకులు



**భారతీయ వెలుగు పరిగి**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కొండిగారి రాములు తుది శ్వాస విడిచాడు కావున శనివారం పరిగి లో కొడంగల్ చౌరస్తా లో ఆయన పోటా కు పూలమాల వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి పీర్ మహమ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేష్ లు మాట్లాడుతూ..ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి రెండు పర్యాయలుగా కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా పోరాట లు ఎన్నో చేసి ప్రజల పక్షనా అసెంబ్లీ లో ప్రజల సమస్యలు పైన ప్రశ్నించి నాడు అసెంబ్లీ సమావేశలకు గోసి కట్టుకుని గొంగడి బుజన వేసుకుని సైకిల్ పైన వెళ్ళి ప్రజల గొంతుక అయిన పోరాట యోధుడు కొండి గారి రాములు.ఎత్తిన ఎర్ర జెండా దించకుండా కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ప్రాణం పోయేవరకు ఎర్ర జెండా భుజాన వేసుకుని మోశారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు చంద్రయ్య, ఇలియాస్, మొయినో దిన్, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి



**భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చ్ 14,.**
చేగుంట మండల కేంద్రంలో దేశంలోనే విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్తును మాదకద్రవ్యాలు,నాశనం చేస్తున్నాయని చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. ఈరోజు మాదక ద్రవ్య రహితంగా తీర్చిదిద్దడమే "నశా ముక్త భారత అభియాన్"ప్రధాన ఉద్దేశం గా మెదక్ చౌరస్తా లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ గుణంకాల ప్రకారం 25 ఏళ్లలోపు యువత అధికంగా బానిసలు అవుతుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం.మాదక ద్రవ్యాలు మానసిక, శారీరిక ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలు అని, ఇవి యువతను చెడు మార్గంలో నడిపిస్తాయని, చదువులో వెనకబడేలా చేస్తాయన్నారు. ఒకసారి దీనికి బానిసైతే ఎంతటి ఆకృత్యాలు నేరాలు చేయడానికి వెనకాడనన్నారు. ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలని తగు సూచనలు తెలిపి ,మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరూ పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ,ఎస్ఐ, సంయోద్దీన్ పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, బోనాల సర్పంచ్ రాములు, మొహమ్మద్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు తాసిల్దార్ శివప్రసాద్

### సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

**భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చి 14**



చేగుంట మండలంలో గృహ అవసరాలకు గ్యాస్ ఎటువంటి కొరత లేదని తాసిల్దార్ శివప్రసాద్ తెలిపారు చేగుంట మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీని శనివారం




ఆయన తనిఖీ చేసి నిల్వలను పరిశీలించారు. అందరికీ సరిపడా సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారం నమ్మవద్దని ఆయన అన్నారు.

# చేగుంటలో ఎస్ వి మొబైల్స్ షో రూమ్ ని ప్రారంభించినచెరుకు శ్రీనివాస్ రెడ్డి





**భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చి 14**
చేగుంట మండల కేంద్రంలో ఎస్ వి మొబైల్స్ ఎలెక్ట్రానిక్ షాపును ప్రారంభించిన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా షాపు యజమా నులు మాట్లాడుతూ ప్రజలకు అతి తక్కువ ధరలలో ఫోన్లు ఫ్రిడ్జు టీవీలు మా షోరూంలో అన్ని రకముల ఎలక్ట్రానిక్ వస్తువులు దొరుకుతాయి జీరో ఈఎంఐ తో ఇవ్వబడును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డితో పాటు షాపు యజమా నులు శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు, మోజామిల్, చేగుంట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాశపోయిన మహేష్, చేగుంట వార్డ్ నెంబర్ లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామ సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అదాశర్మ కొత్త చిత్రం.. సూపర్ వెల్లి!




"ఈ కథ నిజమైన సంఘటనలు, వేరే లోకానికి సంబంధించిన నిజమైన వ్యక్తుల నుంచి ప్రేరణ పొంది తీసుకున్నది... ఒకవేళ మన లోకంలో ఉన్న ఎవరైనా దీనివల్ల బాధపడితే.. అది కావాలనే ఉద్దేశంతో చేసినదే అని తెలుసుకుని సర్దుకుపోండి. కేసులు ఏవైనా ఉంటే ఆ వేరే లోకంలోనే వేసుకోండి"అనే క్యాప్షన్‌తో ఫస్ట్‌లుక్ వీడియోను పంచుకుంటూ రాబోయే తన కొత్త చిత్రాన్ని ప్రకటించింది హీరోయిన్ అదాశర్మ. ఈ సినిమాకు 'సూపర్ వెల్లి' అనే ఆసక్తికరమైన టైటిల్‌ని ఖరారు చేసినట్లు పేర్కొంది. అదాశర్మ ప్రధాన పాత్రలో ఈ చిత్రాన్ని రాజేశ్ బచ్చాని తెరకెక్కిస్తున్నారు. తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్ వీడియోలో అదా.. పోలీసు అధికారిగా కనిపిస్తూనే.. మరోవైపు సూపర్ హీరోగా కనిపిస్తూ నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేస్తుంది.

## అది అసహ్యమైన ప్రవర్తన.. జయం రవి కామెంట్స్‌పై స్పందించిన ఆర్తి

తనపై వచ్చిన ట్రోల్స్‌పై కోలీవుడ్ నటుడు రవి మోహన్ (జయం రవి) ఇటీవల స్పందించిన విషయం తెలిసిందే. మహిళలే కరెక్ట్ అని చాలా మంది అనుకుంటారని, కానీ అసలైన బాధితులు పురుషులే అని ఆయన అన్నారు. ఈ విషయంపై ఆయన భార్య ఆర్తి తాజాగా స్పందించారు. "ఒకవేళ విడాకులు రాక ముందే నేను వేరే వ్యక్తితో కలిసి ఉంటే..?. 'మహిళలే బాధితులు' అని అంటే ఆమోదయోగ్యమా?. దీన్ని ఎవరూ అంగీకరించరు కదా.. మరి అలాంటప్పుడు పురుషుడు అదే పని చేస్తూ తానే బాధితుడిని అని చెబుతుంటే ఎందుకు ప్రశ్నించకూడదు. అలా తిరగడం గర్వించదగ్గ విషయం కాదు.. అదొక అసహ్యమైన ప్రవర్తన" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవి మోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి. రవి మోహన్ దర్శకత్వం వహిస్తున్న సినిమా ప్రారంభోత్సవానికి కెనీషా ఇటీవల హాజరయ్యారు. ఆ ఫొటోలు వైరల్ కావడంతో విమర్శలు రాగా.. "ప్రేమించిన వారి కోసం ఏం చేశానన్నది ఏదో ఒక రోజు మీకు తెలుస్తుంది. నన్ను ఇలా బతకనివ్వండి" అని రవి పోస్ట్ పెట్టారు.





20 ఏళ్ల తర్వాత..

## ఖోస్లా కా... సీక్వెల్

బాలీవుడ్ సీనియర్ నటులు అనుపమ్ ఖేర్, బొమన్ ఇరానీ ప్రధానపాత్రలో నటించిన కల్ట్ క్లాసిక్ కామెడీ సినిమా 'ఖోస్లా కా ఘోస్లా'. 2006లో ఈ చిత్రాన్ని దిబాకర్ బెనర్జీ తెరకెక్కించారు. ఈ ఏడాది ఆరంభంలోనే తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ నటుడు అనుపమ్ ఖేర్ ఇన్‌స్టాలో ఈ సినిమాకి సీక్వెల్ ఉందన్న విషయాన్ని పంచుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సీక్వెల్ అధికారికంగా విడుదల తేదీని ఖరారు చేసుకుంది. చిత్రబృందం ఆగస్టు 28న ఈ సినిమా విడుదల కానుందని పేర్కొంటూ ఇన్‌స్టాలో పోస్టర్‌తో ప్రకటించింది. '20ఏళ్ల తర్వాత ఖోస్లాస్ తిరిగి వచ్చారు.. 'ఖోస్లా కా ఘోస్లా2' అనే క్యాప్షన్‌ని జోడించింది. ప్రశాంత్ భాగియా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తాండవ్ ఫిల్మ్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో మునుపటి తారాగణంతోపాటు నటుడు రవి కిషన్ ఓ కీలకపాత్రలో కనిపించనున్నారట. మధ్య తరగతి వ్యక్తుల ఆకాంక్షలు, కుటుంబ పరిస్థితులు, ఆస్తి వివాదాల నడుమ వ్యంగ్యంగా రూపొందింది మొదటి భాగం.

## ఆ దర్శకుడి ఫెయిల్యూర్‌ను ఇండస్ట్రీ కోరుకుంటోంది-రామ్ గోపాల్ వర్మ



ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. ఈ చిత్ర దర్శకుడు ఆదిత్యధర్‌పై రామ్‌గోపాల్ వర్మ ఇప్పటికే ఎన్నోసార్లు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మరోసారి ఆదిత్యధర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఓ ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూలో వర్మ ఈ సినిమాపై తనశైలిలో మాట్లాడారు.

'ధురంధర్' చిత్రం భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక విప్లవాన్ని సృష్టించిందని వర్మ అన్నారు. సినిమా మేకింగ్ శైలిని ఆదిత్య ధర్ పూర్తిగా మార్చేశారని మెచ్చుకున్నారు. బాలీవుడ్‌లోనే కాకుండా, అన్ని భాషల చిత్రాలపై ఈ సినిమా బలంగా ప్రభావం చూపిందన్నారు. దీని విడుదల తర్వాత కథ చెప్పే విధానం పూర్తిగా మారిపోయిందన్నారు. ముఖ్యంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమపై ఈ సినిమా ప్రభావం తీవ్రంగా ఉందని వర్మ అభిప్రాయపడ్డారు. తెలుగులో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రాలు 'ధురంధర్' మేకింగ్ ప్రమాణాలను అందుకోవడం కోసం భారీగా 'రీ-షూట్స్'లు చేసుకుంటున్నాయని తెలిపారు. దీనివల్ల నిర్మాతలు కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ భారాన్ని మోయాల్సి వస్తోందని, ఈ పరిస్థితికి కారణమైన ఆదిత్యధర్‌పై ఇండస్ట్రీ కోపంగా ఉందని వ్యాఖ్యానించారు.

"చాలామంది మేకర్స్ వారి కంఫర్ట్ జోన్‌లో ఉండి పాత పద్ధతుల్లోనే సినిమాలు తీయడానికి ఇష్టపడతారు. కానీ ఆదిత్య వారిని ఆ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడేలా చేశారు. ఆదిత్యధర్, యామీ గౌతమ్ ఇకపై చాలా జాగ్రత్తగా అడుగులు వేయాలి. వారు ఎప్పుడు ఫెయిల్ అవుతారా? అని చిత్ర పరిశ్రమ మొత్తం ఎదురుచూస్తోంది" అని రామ్ గోపాల్ వర్మ అన్నారు. ఇక ఈ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన 'ధురంధర్ 2' మార్చి 19న విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే.

## అందుకే 'ధురంధర్ 2'ను వదులుకున్నా: అనిల్ కపూర్



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' . రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

"ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం" అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు.

**- ఆదిత్య ధర్ సినిమాలో నటించాలని ఉంది: భూమి పెడ్నేకర్**

'ధురంధర్' చిత్రం తనకెంతో నచ్చిందని నటి భూమి పెడ్నేకర్ చెప్పారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో నటించాలని ఉందన్నారు. 'ధురంధర్' మొదటి భాగం చూసి ఆశ్చర్యపోయినట్లు తెలిపిన భూమి.. దర్శకుడి టేకింగ్‌తో పాటు రణ్‌వీర్ నటన అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

## నా కథ నాకే కొత్తగా ఉందే.. 'బ్యాండ్ మేళం' నుంచి ఎమోషనల్ సాంగ్‌ను రిలీజ్

'కోర్ట్' చిత్రంతో సక్సెస్ అందుకున్న హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన మరో చిత్రం 'బ్యాండ్ మేళం'. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన వెంకట్ నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహించాడు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మూవీపై ఆసక్తిని పెంచింది. శుక్రవారం ఓ ఎమోషనల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. విజయ్ బుల్గానిన్ ఈ పాటను కంపోజ్ చేశాడు.

'ఏంటో ఏమో పిచ్చిది ప్రేమ.. ఎప్పుడో సాయం రానే రాదే.. కనులలో దాగే కలలే చూపే.. ఎటు పోయిందో



కన్నీరై.. ఓసారి ఒక వైపు.. ఓసారి ఇటు వైపు.. నాదారి ఎటువైపు..' అంటూ కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్, సునీత పాడిన విధానం మనసుకు హత్తుకునేలా సాగింది.

"నాదారే తప్పే.. మూసింది తలుపు.. మూగది నా పిలుపు.. నా గుండెలో సలుపు.. వినబడదా చెప్పు.. నా కథ నాకే కొత్తగా ఉందే.. మొత్తని గాయం మాననే లేదే.." అంటూ హీరోయిన్ శ్రీదేవి ప్రియుడ్ని తలుచుకుంటూ ఎమోషనల్‌గా సాగిన ఈ పాట ఆకట్టుకుంది. మార్చి 26న సినిమా రిలీజ్ కానుంది.

## వరల్డ్ క్లాస్ టెక్నాలజీతో అల్లు సినిమాస్




కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో 'అల్లు సినిమాస్' పేరుతో నాలుగు స్క్రీన్‌ల అల్ట్రా-లగ్జరీ మల్టీప్లెక్స్ ప్రారంభించారు. వరల్డ్‌క్లాస్ టెక్నాలజీతో ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను ఈ మల్టీప్లెక్స్ హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన మీడియా మీట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ 'ఈ రోజుల్లో ఆడియెన్స్ సినిమాను చూడటమే కాదు.. దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయాలనుకుంటున్నారు. దాని కోసం ఎంతైనా ఖర్చు పెట్టేందుకు ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. ఆ ఐడియాతోనే లార్జ్ ఫార్మాట్‌లో 'అల్లు సినిమాస్' నిర్మించాం. మల్టీప్లెక్సుల కంటే ఎక్కువ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా, డాల్బీలో చాలా కొత్తగా కనిపిస్తూ, వినిపిస్తుంది. ఈ స్క్రీన్‌లో 78 స్పీకర్లు, 165 సౌండ్ ఔట్‌లెట్లను బయటకు కనిపించకుండా అమర్చాం. జర్మనీ టీం ఈ స్క్రీన్‌ను చూసి ఆశ్చర్యపోయారు. ఒకేసారి 648 మంది కూర్చునే సామర్థ్యం కలిగిన ఈ ఫ్లాగ్‌షిప్ డాల్బీ సినిమా ఆడిటోరియం ప్రపంచంలోనే అతిపెద్ద స్క్రీన్ సైజులలో ఒకటి. 75 అడుగుల వెడల్పు ఫ్లాట్ యాస్పెక్ట్ రేషియోలో, భారతదేశంలో అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్‌గా ఇది నిలిచింది' అని అన్నారు.

TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 15, 2026

# శుభ్‌మన్ గిల్‌కు అత్యున్నత పురస్కారం



భారత క్రికెట్ నియంత్రణ మండలి శుభ్‌మన్ గిల్‌ను 'మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించనుంది. శనివారం 'నమన్ అవార్డ్స్ 2026' జాబితాను విడుదల చేసింది. ఇందులో శుభ్‌మన్ గిల్‌కు మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, స్టార్ ఉమెన్ బ్యాటర్ స్మృతి మంధానకు బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం, మార్చి 15న జరగనుంది. నమన్ అవార్డులు 2006-07లో ప్రారంభించారు. గత ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లను ఈ అవార్డులతో గౌరవిస్తారు. మెన్స్ కేటగిరీలో ఇచ్చే బెస్ట్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును 'పాలీ ఉమ్రిగర్ అవార్డు' అని పిలుస్తారు. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం భారత టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్నాడు. గిల్ పాలీ ఉమ్రిగర్ అవార్డును అందుకోవడం ఇది రెండోసారి. 2025 సంవత్సరంలో 9 టెస్టు మ్యాచ్‌ల్లో 983 పరుగులు చేశాడు. గత ఏడాది టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 754 పరుగులతో రాణించాడు. ఇవి కాకుండా 11 వన్డేల్లో 490 పరుగులు చేశాడు. మరోవైపు, స్మృతి మంధాన వరుసగా రెండో ఏడాది బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ అవార్డును అందుకోబోతోంది. మంధాన ఈ గౌరవాన్ని అందుకోవడం ఇది ఐదోసారి కావడం విశేషం. టీ20 వరల్డ్ కప్ 2026కి ముందు వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను టీ20 జట్టు నుండి తప్పించారు. పేలవమైన ఫామ్ కారణంగా అతడిపై వేటు పడింది. 2025 ప్రారంభం నుండి టీ20ల్లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడటంలో గిల్ విఫలమయ్యాడు. దీని ఫలితంగా టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. స్టార్ బ్యాటర్ అయినప్పటికీ, జట్టు ప్రయోజనాలే ముఖ్యం కావడంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గిల్‌కు అవకాశం ఇవ్వలేదు. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టును ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడం తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ వరుసగా రెండోసారి అందుకున్న జట్టుగా టీమిండియా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్‌ను రికార్డు స్థాయిలో మూడోసారి అందుకున్న ఏకైక జట్టుగా భారత్ చరిత్ర లిఖించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ మొదట్లో తడబడిన చివరికి ఆశించిన స్థాయిలో రాణించి టీ20 వరల్డ్ కప్‌ను నిలుపుకుంది. స్వదేశంలో టీ20 వరల్డ్ కప్ నెగ్గిన జట్టుగా భారత జట్టు నిలిచింది.

# ఐపీఎల్ షెడ్యూల్ లో కీలక మార్పు..!



బౌండరీలమోత... సిక్సర్ల వర్షం కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూలు విడుదలైంది. డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ తో ప్రారంభ మ్యాచ్ ఆడబోతోంది. నాలుగు రాష్ట్రాలైన పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాంతో పాటు పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేదికల మార్పు చేర్పులతో పూర్తిస్థాయి విడుదల ఖరారు చేయలేకపోయారు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రాథమికంగా తొలిజాబితాను విడుదల చేసింది. పది వేదికలపై 20 మ్యాచ్ లతో ఆడే విధంగా షెడ్యూలు ఖరారైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ ఆరంభానికి సమయం ఆసన్నమైంది. దీజజ× ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇండియా ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తోంది. ఐపీఎల్ మెయిన్ స్పాన్సర్ గా టాటా సంస్థ వ్యవహరిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28వ తేదీన ఆరంభం కాబోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 తేదీ మధ్య పది వేదికలపై 20 మ్యాచులతో తొలి జాబితాను ఖరారు చేశారు. బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ ఛండీఘర్, లక్నో, కోల్ కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, హైదరాబాద్ వేదికలలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. యధావిధిగా వీకెండ్ రోజుల్లో డబల్ హెడ్డర్ మ్యాచులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ముప్పై నిమిషాలకు తొలిమ్యాచ్, రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు మరో మ్యాచ్ నిర్వహిస్తారు. ఐపీఎల్ 19వ సీజన్ ఆరంభ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామిస్టే డియం వేదికగా మార్చి 28వ తేదీన శనివారం సాయంత్రం డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు... సన్ రైజర్స్ హైదరాబాద్ తో తలపడబోతోంది. ఐపీఎల్ షెడ్యూల్ ఖరారుతో మ్యాచ్ నిర్వహణ ఏర్పాట్ల పనులు చేపట్టారు. ఐపీఎల్ 2026 సీజన్ రెండో మ్యాచ్ మార్చి 29వ తేదీన ఆదివారం రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ముంబైలో జరుగుతుంది. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ మూడో మ్యాచ్ మార్చి 30వ తేదిన సోమవారం గౌహతిలో జరుగుతుంది. బర్సపర క్రికెట్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ నాలుగో మ్యాచ్ మార్చి 31వతేదీన మంగళవారం న్యూ ఛండీఘర్ లో జరుగుతుంది. ముల్లన్ పూర్ మహారాజ యాదవింద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఐదో మ్యాచ్ ఏప్రిల్ ఒకటో తేదీన బుధవారం లక్నోలో జరుగుతుంది. భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి ఏక్నా క్రికెట్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఆడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఆరో మ్యాచ్ ఏప్రిల్ రెండో తేదీన గురువారం కోలకతాలో జరుగుతుంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ జట్లు పోటీ పడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఏడో మ్యాచ్ ఏప్రిల్ మూడో తేదీన శుక్రవారం చెన్నైలో జరుగుతుంది. చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తల పడుతాయి.



# కేకేఆర్‌లోకి బ్లెస్సింగ్ ముజర్బాని

2026 ఐపీఎల్‌దగ్గర పడుతుండడంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ కీలక ప్రకటన చేసింది. పలు కారణాలతో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదులుకున్న కేకేఆర్ అతడి రిప్లేస్‌మెంట్‌ను శుక్రవారం అనౌన్స్ చేసింది. రానున్న లీగ్‌లో ముస్తాఫిజుర్ స్థానాన్ని జింబాబ్వే స్టార్ ప్లేయర్ బ్లెస్సింగ్ ముజర్బానితో రిప్లేస్ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు అతడిని జట్టులోకి ఆహ్వానిస్తూ కోల్‌కతా సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేసింది. 'జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజర్బానితో కేకేఆర్ అగ్రిమెంట్ చేసుకుంది. ఐపీఎల్ 2026 సీజన్‌కు జట్టుతో చేరతాడు. 6 అడుగుల ఎనిమిది అంగుళాలు ఉండే ముజర్బాని జింబాబ్వే తరఫున టీ20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఇప్పటి దాకా 80 అంతర్జాతీయ టీ20ల్లో 90కిపైగా వికెట్లు తీసి సత్తా చాటాడు. ప్రపంచవ్యాప్తంగా పలు లీగ్‌ల్లో ఆడిన అనుభవం అతడికి ఉంది. అతడి రాకతో మా బౌలింగ్ మరింత పటిష్టంగా మారుతుందని ఆశిస్తున్నాం' అని కేకేఆర్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంకో 10 రోజుల్లో పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభం కావాల్సి ఉంది. ఈ టోర్నీలో ముజర్బానీ ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు ఆడాల్సి ఉంది. అయితే ఐపీఎల్‌లో ఆడే అవకాశం రావడంతో అతడు పీఎస్‌ఎల్ నుంచి వైదొలిగాడు. ఐపీఎల్ కోసం పీఎస్‌ఎల్ నుంచి బయటకు వచ్చేసిన రెండో క్రికెటర్‌గా ముజర్బాని నిలిచాడు. గతేడాది ముంబయి ఇండియన్స్ నుంచి పిలుపు రావడంతో సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్ కూడా పీఎస్‌ఎల్ నుంచి వైదొలిగాడు. కాగా, ఇటీవల ముగిసిన టీ20 వరల్డ్‌కప్‌లో ముజర్బాని అద్భుతంగా రాణించాడు. ఆరు మ్యాచ్‌ల్లో ఏకంగా 13 వికెట్లతో సత్తా చాటాడు. దీంతో ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన మూడో బౌలర్‌గా షార్లీ వాన్ షాల్క్‌విక్‌తో సమంగా ఉన్నాడు. ముఖ్యంగా లీగ్ దశలో ఆస్ట్రేలియాపై జింబాబ్వే విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో ముజర్బానీ నాలుగు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో కేకేఆర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. 2017లో ముజర్బానీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి అతడు 89 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 21.35 యావరేజ్‌తో 106 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ టీ20ల్లో జింబాబ్వే తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన మూడో బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఈ లిస్ట్‌లో అతడికంటే ముందు ఎంగరవ 114 వికెట్లతో టాప్‌లో ఉండగా, సికందర్ రజా (107 వికెట్లు) రెండో స్థానంలో ఉన్నాడు. ఇక 18 టెస్టుల్లో 67 వికెట్లు, 57 వన్డేల్లో 70 వికెట్లు పడగొట్టాడు. ఇక 29ఏళ్ల ముజర్బానీ ఐపీఎల్‌లో ఆడడం ఇదే తొలిసారి. ఇప్పటికే వరల్డ్‌కప్‌లో సత్తా చాటడంతో అతడు తుదిజట్టులో స్థానం దక్కించుకోవడం ఖాయం. ఈ లీగ్‌లో అత్యుత్తమంగా ఆడితే ముజర్బానీ కెరీర్‌కు ఇది టర్నింగ్ పాయింట్‌గా మారే ఛాన్స్ ఉంది. ఇక గతేడాది జరిగిన మినీ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్‌ను కేకేఆర్ రూ.9.2 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ముస్తాఫిజుర్ ఎంపికపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131